సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 145


సోమవారం | 17 మార్చి 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. తదియ సా.4.57, చిత్త మ.12.40, వర్జ్యం రా.6.52 నుంచి 8.39 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.22 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

# నేటి నుంచే 'రైసినా డైలాగ్'



6 లో

- ప్రారంభించనున్న ప్రధాని మోడీ
- 'కాల చక్ర - ప్రజలు, శాంతి, భూగ్రహం' అనే థీమ్ తో సదస్సు
- 125 దేశాల నుంచి 3,500 మందికిపైగా ప్రతినిధుల రాక
- ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వస్తుండటం ఎనలేని ప్రాధాన్యం
- యుద్ధం కాల్పుల విరమణ గురించి చర్చించే ఆస్కారం

భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'రైసినా డైలాగ్' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం ఢిల్లీలో ప్రారంభించనున్నారు. దీనిలో 125 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఓఆర్ఎఫ్) నిర్వహిస్తోంది. ప్రపంచ రాజకీయ, ఆర్థిక అంశాలపై చర్చకు వేదికగా రైసినా డైలాగ్ సదస్సు నిలువనుంది.

## నేను విమర్శలను స్వాగతిస్తున్నా

- ప్రధాని మోడీతో లెక్స్ ఫ్రిడ్మాన్ పాడ్కాస్ట్
- ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రధాని
- రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు పై చర్చ
- గౌతమ బుద్ధుడు - మహాత్మా గాంధీ నడయాడిన భూమి భారతావని అని వ్యాఖ్యలు

## అమెరికాలో తుఫాను విధ్వంసం



6 లో

- తుఫాను ధాటికి 34 మంది మృతి
- టోర్నడోలు అమెరికాలోని కొన్ని ప్రాంతాలు అతలాకుతలం

## ఏపీ సర్కార్‌కు కేంద్రం షాక్



2 లో

- రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు నిరాకరించిన కేంద్రం
- తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు మేలు చేకూర్చనున్న కేంద్రం నిర్ణయం

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం



2 లో

- అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు పరదాలు కట్టుకుని తిరిగారు
- కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం
- తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం
- ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరా వతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దు తామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు.

## బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు



3 లో

- తెలంగాణలో గత పాలకుల అవినీతి బయటపెడతా
- ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టే కుట్ర అని ఆగ్రహం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆర్థిక అవస్థలున్నా... అభివృద్ధిలో తగ్గేదేలే!

- ప్రతి క్షణం... వరంగల్ ప్రగతి కోసం రేవంతన్న పరితపన
- స్టేషన్ ఘనపూర్‌లో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



5 లో

రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసానికి... ప్రస్తుతం మనం ఎన్నో ఆర్థిక అవస్థలు ఎదుర్కొంటున్నామని... అయినా తాము రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కడా తగ్గడం లేదని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించి, పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



2 లో

తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు.

## అధికార భావనలోనే బీఆర్ఎస్ నేతలు




3 లో

- ప్రజలు తిరస్కరించినా..పద్ధతి మార్చుకోవడం లేదు
- బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ఫైర్

## కాంగ్రెస్ అంటేనే సంక్షేమం


- చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజం
- నియోజకవర్గ అభివృద్ధికి రూ 800 కోట్లకు పైగా నిధులిచ్చిన ప్రధాత రేవంత్ రెడ్డి
- స్టేషన్ ఘణపూర్ సభలో మంత్రి సీతక్క



5 లో

చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజమని మంత్రి సీతక్క తెలిపారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గానికి రూ.800 కోట్లకు పైగా నిధులిచ్చిన అభివృద్ధి ప్రధాత రేవంత్ రెడ్డి అని కొనియాడారు.

## అంతో ఇంతే!





ఆ బలమే ఉంటే మొన్న ఎక్కువ సీట్లు వచ్చేవి కదా సార్

## పవన్ ప్రసంగంపై ఘాటు విమర్శలు



2 లో

- పార్టీ ఉద్దేశాన్ని గురించి పవన్ పట్టించుకోవడం లేదు
- బీజేపి డైరెక్షన్‌లో ఆయన నడక, వ్యవహారం
- పీసీసీ అధినేత్రి షర్మిల

ఎతాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగంపై చెలరేగిన దుమారం ఇంకా తగ్గట్లేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సహా కూటమేతర పార్టీలన్నీ కూడా పవన్ కల్యాణ్‌కు కౌంటర్ ఇస్తోన్నాయి.

## సీఎం గారూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారా?

- అందుకు ప్రభుత్వ భూములే దొరికాయా
- యూనివర్శిటీ భూములు..భావితరాలకు ఆస్తులు
- ప్రభుత్వ వైఖరిపై ప్రధానికి వివరిస్తా
- హాస్టళ్ళు , గురుకులాలు స్వంత భవనాలు నిర్మించాలి
- 6 వేల మందితో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో బీసీ నేత, ఎంపి ఆర్.కృష్ణయ్య

యూనివర్శిటీ భూములను వేలం వేస్తే సహించేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. వేలం పాటలో పాల్గొని ఆ భూములను దక్కించుకోవాలని చూసే వ్యాపారులను..విద్యార్థులు వదిలి పెట్టరని, తిరిగి ఆ భూములను విద్యార్థలు స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలి ఇతర స్థలంలో ప్రభుత్వ భూములు వేలం వేసి అమ్మాలని చూస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం.



3 లో

## శవం దగ్గర పుట్టిన పార్టీ వైసీపీ



2 లో

- చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యపై మంత్రి లోకేశ్ ఖండన
- మరో శవంతో అధికారంలోకి వచ్చింది
- టీడీపీ కార్యకర్త హత్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన నారా లోకేశ్

## పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతల వెనుక ఉన్న దుష్ట శక్తులను వెలికి తీయాలని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు సమస్యల్లో కూరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేయడం అంటే హిందూ ధర్మం గుండెపై బుల్డోజర్లతో దాడి చేయడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. అటవీ శాఖ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పనిచేస్తుండగా, అటవీ శాఖ అధికారులే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు చేపట్టారని వెల్లడించారు. మరి, సనాతన ధర్మ పరి రక్షణ గురించి మాట్లాడే పవనానంద స్వామి వారి గొంతుక ఇప్పుడెందుకు మూగబోయిందని భూమన నిలదీశారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై స్పందించిన పవన్, ఇప్పుడు కాశినాయన క్షేత్రం విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

## పదో తరగతి విద్యార్థులకు లోకేష్ శుభాకాంక్షలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆంధ్ర ప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి భయాలూ లేకుండా విద్యార్థులంతా చక్కగా పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని లోకేశ్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి సకాలంలో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా ఎగ్జామ్స్ రాయాలని సూచించారు. సంవత్సరం పాటు పడిన కష్టానికి సరైన ప్రతిఫలం వచ్చే సమయం ఇదేనని అన్నారు. ప్రశాంతంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోకేశ్ చెప్పారు. సమయాన్ని వృథా కాకుండా టైమ్ మేనేజ్మెంట్ చేయాలని, సకాలంలో అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాసేలా దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రాల్లో ఇప్పటికే అన్నీ సౌకర్యాలు కల్పించామని, ఎండాకాలం నేపథ్యంలో మంచినీరు సహా ఇతర సౌకర్యాలు కల్పించినట్లు మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తాం

- అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు పరదాలు కట్టుకుని తిరిగారు
- కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం
- తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం
- ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దు తామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది**

జనం కోసం, తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమిపై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. బ్రిటిష్ వారు ప్రజలను ఇబ్బందులు పెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటిష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు1901 మార్చి 16న మద్రాసులో పుట్టారు. పుట్టింది మద్రాసులోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరులోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాష వారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయంలో ప్రజలు పెద్దగా ముందుకు రాలేదు. ఆ సమయంలో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజుల పాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టిశ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్‌లో నెహ్రూ ప్రకటించారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం స్వపరిపాలనలోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానంను డిసెంబర్ 15ను ఘనంగా నిర్వహించాం. అని సీఎం అన్నారు.

**2047 నాటికి నెంబర్-1 రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం**

పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌ను 2047 నాటికి నెంబర్ వన్ గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీరాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమే.

**12 నెలలు...12 కార్యక్రమాలు**

ఈ రోజుకు 125వ జయంతి వేడుకల్లోకి అడుగుపెట్టాం. వచ్చే ఏడాది మార్చి 16 వరకు ప్రతినెలా ఒకటి చొప్పున 12 రకాల కార్యక్రమాలు చేపడతాం. అప్పటికి 125వ జయంతి ఉత్సవాలు పూర్తవుతాయి. ఈ ఉగాది నుంచి పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం.

ఇది జయప్రదం చేస్తే సమజాంలో సుస్థిరత ఉంటుంది. పెద్దపెద్ద భవనాలు కడుతున్నాం....

కానీ పక్కనే ఉన్నవారికి కనీసం ఇల్లు కూడా ఉండటం లేదు. అందరం సమానంగానే పుడతాం. కానీ చదువుకుని కొందరు అవకాశాలు ఉపయోగించుకుని ఇంకొందరు ఊహించని స్థాయికి వెళ్లిపోతారు.

ఊర్లో ఉండేవారు అక్కడే ఉండిపోతారు. అందుకే పేదలను పైకి తీసుకురావాలి. రాబోయే 5 ఏళ్లలో పేదరిక నిర్మూలనకు ప్రతివ్యక్తి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఇబ్బందిలేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. వైశ్యుల్లోనూ పేదలు ఉన్నారు. సమాజహితం కోసం అందరూ పని చేయాలి. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని మనం ముందుకు తీసుకెళ్లాలి.

తెలుగు రాష్ట్రం కోసం ఆయన ఆత్మబలిదానం చేశారు. కనీసం తెలుగుజాతి కోసం మీరు పదిమందిని పైకి తీసుకురావాలి... పదిమందికి ఆయన త్యాగాలను వివరించి స్ఫూర్తి రావాలి. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో అమరజీవి జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఆమె పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకుడు పది మంది ఉంటే ఏడాదిలోనే భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణదీక్ష చేస్తూ ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణకు కూడా ఎంతో కృషిచేశారన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశకల్పించాలని పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకురిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో హడ్కో అధికారం బృందం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గ అమ్మ సన్నిధికి ఆదివారం హడ్కో అధికారం బృందం విచ్చేసింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో హడ్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కుల్శ్రెస్టా, కార్పొరేట్ ప్లానింగ్ డైరెక్టర్ ఎం నాగరాజు, ఫైనాన్స్ డైరెక్టర్ దిల్జిత్ సింగ్ కటారి, ఆంధ్రప్రదేశ్ రీజినల్ చీఫ్ బిఎస్ఏ మూర్తి, ఇతర అధికారులు శ్రీనివాస్ టి సుబ్బారావు లు,ఇంద్రకీలాద్రి వచ్చిన వీరికి ప్రభుత్వ అధికారులను ఆలయ సంప్రదాయం ప్రకారం పండితులు, అధికారులు ఘన స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి బృందం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఏర్పాటు చేసి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

## ఏపీ సర్కార్‌కు కేంద్రం షాక్

- రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు నిరాకరించిన కేంద్రం
- తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు మేలు చేకూర్చనున్న కేంద్రం నిర్ణయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి సర్కార్ కు ప్రధాని మోడీ భారీ షాకిచ్చారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను నిరుత్సాహ పరుస్తూ ఓ కీలకమైన పథకానికి బ్రేక్ వేశారు. అసలే తెలంగాణ అభ్యంతరాలతో సతమతం అవుతున్న వేళ కేంద్రం నిర్ణయం ఏపీకి శరాఘాతంగా మారబోతోంది. మరోవైపు కేంద్రం నిర్ణయంతో తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ కు భారీ ఊరట లభించినట్లయింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు నిరాకరించింది. గత నెల 27న నిర్వహించిన ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఏపీ అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తుల అభ్యంతరాలు వ్యక్తం చేసింది. తాజాగా దీనిపై విడుదల చేసిన మినిట్స్ లో పర్యావరణ అనుమతులు కోరే ముందు అక్కడ ఎలాంటి పనులు చేయలేదని పూర్తి ఆధారాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. అదే సమయంలో తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ ఈ పథకాన్ని వ్యతిరేకిస్తూ చెన్నైలోని జాతీయ హరిత ట్రైబ్యునల్ లో కేసు వేశారు. ఇందులో ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు తొలిదశకు అనుమతులు అవసరం లేదని వాదించింది. దీంతో రెండో దశ పర్యావరణ అనుమతులకు మాత్రమే దరఖాస్తు చేసింది. దీనిపై స్పందించిన కేంద్ర పర్యావరణ శాఖ ఏపీ ప్రభుత్వం తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దరఖాస్తును తిరస్కరించింది. తద్వారా ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు నిరాకరించింది. ఈ నిర్ణయం ఏపీలో కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా మారగా.. అటు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కు భారీ ఊరటనిచ్చింది. తమ ప్రభుత్వం నిరంతరాయంగా చేసిన ప్రయత్నాల ఫలితంగానే కేంద్రం ఈ ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతర్ రాష్ట్ర నిబంధనలు ఉల్లంఘించి చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు నిరాకరించడం తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు మేలు చేస్తుందన్నారు మంత్రి.

## పవన్ ప్రసంగంపై ఘాటు విమర్శలు

- పార్టీ ఉద్దేశాన్ని గురించి పవన్ పట్టించుకోవడం లేదు
- బీజేపీ డైరెక్టన్ లో ఆయన నడక, వ్యవహారం
- పీసీసీ అధినేత్రి షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగంపై చెలరేగిన దుమారం ఇంకా తగ్గట్లేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సహా కూటమేతర పార్టీలన్నీ కూడా పవన్ కల్యాణ్‌కు కౌంటర్ ఇస్తోన్నాయి. తెలుగు దేశం క్యాడర్‌ను సైతం తీవ్ర అసహనానికి గురి చేసిందా స్పీచ్. పవన్ కళ్యాణ్ ప్రసంగంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడారు. ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ భావజాలాన్ని ఆయన వ్యాప్తి చేస్తోన్నారంటూ మండిపడ్డారు. ఇలాంటి చర్యలను అడ్డుకుంటామని, హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. రెండు రాజయోగాలు... ఈ రాశులకు అఖండ ధనయోగం తాజాగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల స్పందించారు. ఘాటు విమర్శలు చేశారు. పవన్ కల్యాణ్, జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి ప్రశ్నించారు. బీజేపీ మైకం నుంచి బయటపడాలంటూ హితవు పలికారు. పార్టీని స్థాపించిన ఉద్దేశాన్ని కూడా పవన్ కల్యాణ్ విస్మరించి ప్రవర్తిస్తోన్నారంటూ చురకలు అంటించారు. చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు పవన్ కల్యాణ్ ఎప్పుడో నీళ్లొదిలేశారని, ఇప్పుడాయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అడుగుజాడలను ఆదర్శంగా తీసుకు న్నారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నారంటూ మండిపడ్డారు. జనసేన పార్టీని ఆంధ్ర మతసేన పార్టీగా మార్చారంటూ విమర్శించారు వైఎస్ షర్మిల. జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి దాన్ని ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం అంటూ ధ్వజమెత్తారు. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్రలో విభజించు.. పాలించు అన్నట్లుగా ఆయన వైఖరి ఉండటం విచారకరమని పేర్కొన్నారు.

## శవం దగ్గర పుట్టిన పార్టీ వైసీపీ

- చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యపై మంత్రి లోకేశ్ ఖండన
- మరో శవంతో అధికారంలోకి వచ్చింది
- జగన్‌ను జనం ఛీకొట్టినా హత్యా రాజకీయాలు మానడం లేదు
- టీడీపీ కార్యకర్త హత్యపై నారా లోకేశ్ ఆగ్రహం
- రామకృష్ణ హత్యను ఖండించిన పల్లా శ్రీనివాసరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యను మంత్రి లోకేశ్ ఖండించారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. వైసీపీ రాక్షస మూకల దాడిలో గాయపడి మృతిచెందిన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. ఈ దాడిలో గాయపడిన రామకృష్ణ కొడుకు సురేశ్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాను. ఒక శవం దగ్గర పుట్టి, మరో మృతదేహంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ, జగన్మోహన్ రెడ్డిని జనం ఛీకొట్టారు. అయినా హత్యా రాజకీయాలు మానడం లేదు. నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తాం వైసీపీ రక్త చరిత్రకు టీడీపీ సైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం అని లోకేశ్ పేర్కొన్నారు. రామకృష్ణ హత్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. వైసీపీని ప్రజలు తిరస్కరించినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదన్నారు.

## ఏపీని ధ్వంసం చేశారు

### జగన్‌పై మంత్రి రామానాయుడు ఫైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వంసం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద విధ్వంసకారుడుగా చరిత్రలో జగన్ నిలిచిపోయారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. పాలకొల్లు నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులను ఆదివారం మంత్రి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇరిగేషన్ అత్యవసర పనులకు సీఎం చంద్రబాబు రూ.380 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి రామానాయుడు అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో రూ.95.44 లక్షల కుటుంబాలకు రక్షిత మంచినీరు అందించనున్నామని తెలిపారు. ఏపీని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వంసం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో రాజధాని అమరావతి, పోలవరానికి ఎంతో నష్టం కలిగిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విధ్వంసకారుడిగా చరిత్రలో జగన్ నిలిచిపోయారని మంత్రి రామానాయుడు ఆరోపించారు.

## భక్తులు క్యూలైన్లలో ప్రవేశించే విధానంపై ఆరా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య న్యాయ విచారణ కమిషన్ శనివారం తిరుమలలోని క్యూలైన్ల నిర్వహణను పరిశీలించింది. శుక్రవారం తిరుమలకు చేరుకున్న కమిషన్ ఛైర్మన్ సత్యనారాయణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, లైజన్ ఆఫీసర్ రూప్‌చంద్, కమిషన్ సభ్యులతో కలిసి శనివారం ఉదయం ఔటర్ రింగ్‌రోడ్డులోని సర్వదర్శన భక్తుల క్యూలైన్‌లోకి ప్రవేశించి పరిశీలించారు. అక్కడ భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించే విధానంపై కమిషన్‌కు వైకుంఠం క్యూకాంప్లెక్స్ ఏఈవో శ్రీహరి, విజిలెన్స్ ఏవీఎస్వో విశ్వనాథం వివరించారు. అనంతరం నారాయణగిరి షెడ్ల వద్దకు చేరుకుని క్యూలైన్లను పరిశీలించారు. తర్వాత వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లో సీసీటీవీ రూమ్‌ను, తర్వాత వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని 13, 14, 15, 16, 17 నంబర్ల కంపార్టుమెంట్లను పరిశీలించారు. భక్తులు కంపార్టుమెంట్‌లోకి ప్రవేశం, నిష్క్రమణ, దర్శనం కోసం నిరీక్షించే విధానాన్ని చూశారు. దర్శనానికి భక్తులను విడిచిపెట్టే క్రమంలో తోపులాటలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారనే అధికారులను అడిగారు. భవిష్యత్తులో తిరుమలలోని క్యూలైన్లలో తొక్కిసలాటల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

## పింఛన్ దారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ పింఛన్ దారులకు ప్రభుత్వం ఓ గుడ్ న్యూస్ చెప్పింది. గత కొన్నేళ్లుగా వాళ్లు ఎదుర్కొంటున్న కష్టాలకు చెక్ పెట్టేలా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఆధార్ ప్రాధికార సంస్థ ఉడాయ్ తాజాగా సాఫ్ట్ వేర్ మార్చడంతో అందుకు అనుగుణంగా లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో పెన్షన్ లబ్దిదారులకు దీర్ఘకాలంగా ఉన్న ఓ సమస్య తీరబోతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్టీఆర్ భరోసా కింద ఇస్తున్న లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే ఇలా పెన్షన్లు తీసుకునే సమయంలో వృద్ధులైన లబ్దిదారులు తమ వేలి ముద్రల్ని స్కాన్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా స్కానర్లపై వీరి వేలి ముద్రలు తీసుకుని పెన్షన్లు ఇస్తున్నారు. అయితే వృద్ధాప్యం కారణంగా అరిగిపోయిన వేలి ముద్రలు స్కానర్లపై పడటం లేదు. దీంతో వారికి పెన్షన్ల పంపిణీలో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి చెక్ పెట్టేలా ప్రభుత్వం ఇప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్త ఫింగర్ ప్రింట్ స్కానర్లు పంపుతోంది. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో వాడేందుకు వీలుగా ఈ నూతన ఫింగర్ ప్రింట్ స్కానర్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పింఛన్లు ఇచ్చేటప్పుడు లబ్దిదారుల వేలిముద్రలను ఈ పరికరం సహాయంతో తీసుకుంటారు. అయితే ఆధార్ సాఫ్ట్ వేర్ ను ఉడాయ్ సంస్థ అప్ డేట్ చేయంతో గతంలో ఉన్న పాత పరికరాలు పనికి రాకుండా పోయాయి. దీంతో ప్రభుత్వం ఉడాయ్ అప్ డేట్ చేసిన సాఫ్ట్ వేర్ పనిచేసే విధంగా కొత్త స్కానర్లను అందుబాటులోకి తెస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలకు మొత్తం 1,34,450 స్కానర్లను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. సచివాలయాల వారీగా ఆ పరికరాలను సిబ్బందికి అందజేయాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఉత్తర్వులిచ్చింది. ఐదేళ్ల క్రితం కొనుగోలు చేసిన స్కానర్లు కావడంతో ఫింగర్ ప్రింట్ సరిగా పడక సిబ్బంది, లబ్దిదారులు ఇన్నాళ్లూ ఇబ్బందులు పడ్డారు.

# జాంబియా దేశంలో సత్ఫలితాలిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు

- సుస్థిర, పునరుత్పత్తి వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోన్న జాంబియా
- రసాయనాలు లేకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యం అంటున్న నిపుణులు
- ఏపీ విద్యార్థుల స్టడీ టూర్‌లు, గేమ్ చేంజర్ అంటూ ప్రశంసలు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రసాయనాలు లేకుండా పంటలు పండించవచ్చునని ఏ రోజు ఊహించలేదు. ప్రకృతి వ్యవసాయ విధానంలో అది సాధ్యం అని నిరూపితమైంది. తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన పంటలు పండించి సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయడం ద్వారా మా పొలాలకు బంగారు భవిష్యత్తు అందించవచ్చు. ఇవి ప్రకృతి వ్యవసాయం పట్ల తమ అనుభవంలో నుంచి వచ్చిన జాంబియా దేశ రైతుల మాటలు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కు చెందిన రైతు సాధికార సంస్థ ఓ ప్రత్యేక బృందాన్ని జాంబియా దేశం పంపి అక్కడ ప్రకృతి వ్యవసాయ ప్రయోగాలను మొదలు పెట్టింది. ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల కలిగే నేల ఆరోగ్యం, దిగుబడి పెంపు పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో మొదలుపెట్టిన ప్రకృతి వ్యవసాయం సుస్థిర మరియు పునరుత్పత్తి వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోంది. కస్సీ వ్యవసాయ శిక్షణా కేంద్రం (కేఏటీసీ), వాల్పోనాస్కా విజ్ఞాన క్షేత్రం (వీ ఎల్ ఎఫ్) ఆహ్వానం మేరకు జాంబియా దేశంలోని లువింగు మరియు లుసాకా జిల్లాలలో రైతు సాధికార సంస్థ పైలట్ కార్యక్రమంను ప్రారంభించేందుకు వెళ్ళిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం () బృందం అనేక ప్రకృతి వ్యవసాయ మోడల్ లను పరిచయం చేస్తూ అక్కడి సాగు పనుల్లో పలుపంచుకొంటోంది. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీ టి. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఛీఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్ అధికారి శ్రీ లక్ష్మానాయక్ సాంకేతిక సహకారంతో టెక్నికల్ అధికారులు ఇర్ఫాన్ షేక్, గోర్లే రవిచంద్ర, శివ శంకర్, సుకన్య, నాగేంద్రమ్మ, రవిచంద్ర లు స్థానిక భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తూ ప్రయోగాల ద్వారా అక్కడి రైతులకు,విద్యార్థులకు, వ్యవసాయ నిపుణులకు ప్రకృతి వ్యవసాయ పరిజ్ఞానాన్ని బదలాయింపు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనే రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం లో ఏ గ్రేడ్ , ఏటీఎం (ఎనీ టైమ్ మనీ), పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ) నమూనా లను పరిచయం చేస్తున్నారు. సుస్థిరమైన ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా వ్యాప్తి చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.రసాయన వ్యవసాయంతో పోల్చి స్థానిక రైతులు ప్రకృతి వ్యవసాయ ఫలితాల పట్ల సంతోషం, సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో దాదాపు 100 శాతం మొలకలు రావడం అక్కడి రైతులను ఆనందానికి, ఆశ్చర్యం కు గురి చేస్తున్నాయి. ఉదాహరణకు రెండు వేర్వేరు విధానాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఓ పంటను పరిశీలిస్తే ప్రకృతి వ్యవసాయంలో 30 రకాల పంటలకు 27 పంటలు మొలకెత్తగా రసాయన వ్యవసాయంలో కేవలం 5 పంటలు రావడం అక్కడి రైతులను ఆశ్చర్యానికి గురి చేయడమే గాకుండా ప్రకృతి వ్యవసాయం పట్ల సంపూర్ణ విశ్వాసం కలిగించింది. రసాయన వ్యవసాయ పంటలు చీడ పురుగుల బారిన పడగా, ప్రకృతి వ్యవసాయ పంటలు ఎలాంటి పురుగును దరిచేయకుండా తమను తాము కాపాడుకొంటున్నాయి. ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరించే బీజామృతం, ఘన, ద్రవ జీవామృతం సత్ఫలితాలను అందిస్తున్నాయి. వాల్పోనాస్కా విజ్ఞాన క్షేత్రం డైరెక్టర్ సిస్టర్ మోడెస్టర్ మా దేశంలో ప్రకృతి వ్యవసాయ ఆవిష్కరణ సుస్థిర వ్యవసాయానికి కొత్త దారి చూపింది. ప్రకృతి వ్యవసాయ విధానాలు నేల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడమే గాకుండా రైతుల సాధికారతకు ఎంతగానో దోహదం చేస్తుందని తన అభిప్రాయం వెలిబుచ్చారు. కస్సీ వ్యవసాయ శిక్షణా కేంద్రం డైరెక్టర్ క్లాస్ ఇప్పటి వరకు మేము అనేక వ్యవసాయ నమూనాలను చూశాం, కానీ రైతు సాధికార సంస్థ నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్యత తదితర అనేక రకాల ప్రయోజనాలను కల్పించేలా రూపొందించిన నమూనాలను మరెక్కడా చూడలేదు. మా దేశ ఆహార భద్రతకు ఇదో పెను మార్పుఅని గేమ్ చేంజర్ గా అభివర్ణించారు. దేశంలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు వచ్చి ప్రకృతి వ్యవసాయ విధానాలలో పాలుపంచుకొంటున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో వినియోగించే జీవ ఉత్ప్రేరకాల పనితీరు, మొక్కల పెరుగుదల, నేల ఆరోగ్యం పై అధ్యయనాలు చేస్తున్నారు.పాఠ్య పుస్తకాలలో చొప్పించే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆఫ్రికా మరియు అంతర్జాతీయ స్థాయి నేపథ్యం కలిగిన 24 మంది డాక్టరేట్ విద్యార్థులు స్టడీ టూర్ నిమిత్తం కస్సీ వ్యవసాయ శిక్షణా కేంద్రం కు తరలి వచ్చారు. సుస్థిర వ్యవసాయం, పౌష్టికాహార భద్రత తదితర అంశాలలో ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా తోడ్పడుతుంది అనే కోణంలో పరిశోధనలు చేయడానికి మాకు ఈ టూర్ సహకరిస్తుందని విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకొన్నారు. ఇటీవల మార్చి 12 వ తేదీన కాంగో మరియు ఉత్తర జాంబియా నుంచి యువ రైతులు వచ్చి ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను పరిశీలించారు. వాల్పోనాస్కా విజ్ఞాన క్షేత్రం డైరెక్టర్ సిస్టర్ మోడెస్టర్ తో పాటు రైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల పరిమాణం, రుచి పట్ల ఉద్వేగం పొందుతున్నారు. రైతు సాధికార సంస్థ బృందం పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అంకితభావాన్ని అభినందిస్తున్నారు.



# ఇంకా అధికార భావనలోనే బీఆర్ఎస్ నేతలు

**ప్రజలు తిరస్కరించినా..పద్ధతి మార్చుకోవడం లేదు**

**బీఆర్ఎస్ పై మంత్రి పొన్నం ఫైర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో10 సంవత్సరాల అధికారంలో ఉండి ప్రజలు తిరస్కరించిన ఇంకా అధికారంలో ఉన్నామనే భావన నుం డి బయ ట కు వస్థలేరని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆదివారం ముల్కనూర్లో ఆయనమీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి సలహా ఇవ్వండి , విమర్శించండి. మీరు ఉద్యమించాలని అనుకున్నపుడు ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్ ఓపెన్ చేశామని తెలిపారు. కానీ అవన్నీ ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఉండాలి. పరిధి దాటి పోతున్నారు అది మంచిది కాదని మంత్రి హెచ్చరించారు. శాసన సభ లో ప్రతిపక్షాలకు మాట్లాడడానికి కూడా అన్ని రకాలుగా అవకాశం ఇస్తున్నాం. ఎక్కడ అప్రజాస్వామికంగా వ్యవహరించడం లేదు. శాసన సభ సమావేశాల తరువాత మరోసారి వస్తా. అందరం కూర్చొని సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. జాతీయ రహదారి పనుల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అనేక రివ్యూ లో చేశాంమూలకనూరు చౌరస్తా లో జరుగుతున్న పనులపై జిల్లా కలెక్టర్ రోడ్ అథారిటీ అధికారులతో మాట్లాడను. పనులు వేగంగా జరుగుతున్నాయి.. పనులు పూర్తి చేసే బాధ్యత నాది. ఎంపీ బండి సంజయ్ సహకారంతో ఈ మండలానికి నవోదయ స్కూల్ ప్రాసెస్ నడుస్తుంది. పీవీ నరసింహారావు మెమోరియల్ పనులు నడుస్తున్నాయి కలెక్టర్ రివ్యూ చేశారు. మండలంలో ఎక్కడ తాగు నీటి సమస్య లేదు. అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. మా గ్రామా ల్లో ఉన్న నేతలు ఏ సమస్య వచ్చిన సమాచారం ఇస్తున్నారు. ధర్మసాగర్ పంప్ నడుస్తుంది.. ధర్మసాగర్ నీళ్ల ఇప్పిస్తాం. ఎవరికైనా రాజకీయంగా ప్రజాస్వామ్య బద్దంగా పరస్పర విమర్శలు చేసుకునే హక్కు అందరికీ ఉంది. కానీ కొన్ని వీడియోలు కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా ,అశ్లీల మైన భాషతో మాట్లాడుతున్నారుఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని శాసన సభ వేదికగా నిన్న పల్లా రాజేశ్వర రెడ్డికి చెప్పడం జరిగింద న్నారు. ఆ విడియో నిన్ను ఉద్దేశించి మీ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లా డితే మీరు సమర్థిస్తే నాకు ఏ అభ్యంతరం లేదు. మేము జర్నలిస్టులకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ పార్టీకి టీవీ లు పేపర్లు లేవుజర్నలిస్టులు మంచికి మంచి చెడుకు చెడు రాస్తారు అనే విశ్వాసం ఉంది. నియోజకవర్గాల అభివృద్ధి ,ప్రజా సమస్యలు పై ముందుకు పోతున్నాం

# దొంగలు, దోపిడీదారుల బట్టలిప్పి నిలబెడతా

- కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించిందో చెప్పాలి
- ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పాలి
- కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యమైనా యువతకు చెప్పాలి
- తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘన్పూర్ ను తీర్చిదిద్దుతా
- నియోజకవర్గ అభివృద్ధి కి రూ.800 కోట్లు కేటాయిస్తున్నాం
- స్టేషన్ ఘన్పూర్ లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘన్పూర్ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రూ.800 కోట్లతో స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు సీఎం తెలిపారు. ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రాంతం వరంగల్ అని, వరంగల్కు ఎయిర్పోర్టును కూడా సాధించుకున్నామని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం శివునిపల్లెలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.20,617 కోట్లతో రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పారు. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని, ఆయన చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..”తెలంగాణ అప్పులు గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాలి. తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు. కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు పెట్టి పోయారు. రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొడితే.. రూ.7,200 కోట్లు మేం చెల్లించాం. గ్రూప్ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని వర్గాల ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. కేసీఆర్ రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం నిర్మించారు. నిర్మించిన మూడేళ్లకే అది కూలిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరమని ప్రజలే అంటున్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో కట్టినవే. ఏటా తెలంగాణలో 1.56 కోట్ల టన్నుల ధాన్యం పండింది. తెలంగాణలో ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ సిద్ధమా?. ఏ టైమ్ అయినా.. ఏ ప్రాజెక్టుపై అయినా చర్చకు నేను సిద్ధం. కేసీఆర్, హరీశ్ రావు ఇద్దరూ రండి తేల్చుకుందాం. కేసీఆర్ ఫామ్హౌస్కే పరిమితమయ్యారు. ఆయన తన అనుభవం తెలంగాణ ప్రజలకు ఎందుకు ఉపయోగించరు?. రాష్ట్రాభివృద్ధి కేసీఆర్కు పట్టదా?. తీసుకుంటున్న జీతానికైనా ఆయన న్యాయం చేయాలి. కల్వకుంట్ల కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించింది?. ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పండి. కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యం యువతకు చెప్పండి. తెలంగాణను పాపాలపుట్ట మాదిరి అప్పులపాలు చేశారు. దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి బజారులో నిలబెడతా. కేసీఆర్ పాపాల చిట్టా మొత్తం విప్పుతా. కేసీఆర్ను జాతిపిత అని హరీశ్రావు అంటున్నారు. ఆ జాతిపితకు.. కేసీఆర్కు పోలిక ఉందా?. అసలైన జాతిపితకు మందు వాసన తెలుసా?. అసలైన జాతిపిత దళిత వాడల్లో జీవితం గడిపితే.. మరి ఈ జాతిపిత ఎక్కడున్నారు?. తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ.. తెలంగాణ జాతిపిత అంటే ప్రొ. జయశంకర్” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు





# తెలంగాణలో కూటమి సర్కార్ ఖాయం

**టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాబోయే కాలంలో తెలంగాణలో టీడీపీ కూటమి సర్కార్ ఏర్పడటం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించడం వల్ల ఆ పార్టీ తిరిగి అధికారంలోకి రాలేక పోయిందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో అసంతృప్తులు పెరుగుతున్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి హయాంలో అభివృద్ధి జరిగిందని, ఆయన ముందు చూపువల్లే నేడు హైదరాబద్లో ఐటీ రంగం ముందంజలో ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో టీడీపీ, కూటమి అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు టీడీపీకి అండగా ఉంటారని, యువత జనసేనానికి మద్దతుగా ఉన్నారని, ప్రధాని నరేంద్రమోడీ కొనసాగిస్తున్న అభివృద్ధికి ప్రజలు జేజేలు కొడుతున్నారని తెలిపారు. ప్రజల్లో వస్తున్న మార్పును టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గ్రహించారని, పార్టీ బలోపేతం పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, అలాగే తెలంగాణలో కూడా ఆయన నాయకత్వంలో అభివృద్ధి జరుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని దశరథ్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి.. నీకు ఇదేం అలవాటు

- కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి
- కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్ల ను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు
- బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపక్ష నేతల బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో అర్థం కావడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏం చూద్దామని అలా మాట్లాడుతున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. చట్ట సభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా అంటూ మండిపడ్డారు. మరో కేసీఆర్లా రేవంత్ రెడ్డి తయారయ్యారని ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. “తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబంపై రేవం త్ అవినీతి ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు ఎప్పటివరకూ బయట పెడతారో ఆయన డేట్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి. కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు. కేసీఆర్ అవినీతి సొమ్మును వెనక్కి తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కల్వకుంట్ల కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తా, బొక్కలో వేస్తానని రేవంత్ చెప్పారు. కానీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. కాంగ్రెస్ సర్కార్ హామీల ఎగవేత, సమాధానాల దాటవేత అన్న ధోరణి ప్రదర్శిస్తోంది.

**చర్చకు సిద్ధమా? :** ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. “ తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఏకపాత్రాభినయం చూశాం. రేవంత్ తన కాలేజీ రోజుల్లో ఇలాంటి ఏకపాత్రాభినయం చేసినట్లు ఉన్నారు. నేను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే ఎక్కడా సమాధానం చెప్పకుండా దాటవేశారు. జవాబులు చెప్పకుండా కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించింది. పస లేని, మ్యాటర్ లేని ఏకాపాత్రాభినయం మాత్రమే రేవంత్ చేశారు. శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఏ హామీలు గెలిపించాయో.. ఆ గ్యారెంటీలకే చట్టబద్ధత లేకుండా పోయింది. శాసనసభ ఇంకా మరికొన్ని రోజులు కొనసాగుతుంది. ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా?. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితిలో రేవంత్ సర్కార్ ఉంది. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయా?, ఇంకెవరైనా అడ్డుకుంటున్నారా? అనేది రేవంత్ చెప్పాలి.

**మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది..!**

రుణమాఫీ పూర్తి చేశామని గవర్నర్తో అబద్ధాలు చెప్పించారు. నిర్మల్ జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లయినా సరే రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధం. మేనిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ డెవలప్మెంట్, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారు. లంకె బిందెల కోసమా?. మీ ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపే శ్రద్ధ పేదలకు మంచి చేసేందుకు లేదా?. కాంగ్రెస్, బీఆర్ఎస్ దూప్ ఫైట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ నేతను శాసనసభ నుంచి బహిష్కరించి దానిపైకి చర్చ డైవర్ట్ చేస్తున్నారు. మీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదంటే ఎలా?. దుబాయ్లో కేటీఆర్ ఏం చేశారో రికార్డులు ఉన్నాయన్నారు. వాటిని బయటపెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మళ్లీ నేనే ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ చిట్ చాట్లో చెప్పారట. అంటే ఆయనకు నమ్మకం లేక అలా చెప్పారేమో. మంత్రులు ఆయన్ను ప్రశాంతంగా ఉండనివ్వడం లేదని ఇక్కడే అర్థమవుతోంది. మరో ఐదేళ్లు కాదు.. ఈ ఐదేళ్లయినా సీఎంగా ఉంటారో లేదో చూసుకోండి. రేవంత్ ముందు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను సరిగ్గా కాపాడుకోవాలని” అన్నారు

# తెలంగాణలో మండుతున్న ఎండలు

**హైదరాబాద్తో పాటు మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ**

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎప్రిల్లో ఎండలు మండు అని చదివే ఉంటారు. కానీ, మార్చి నెల మొదలైన నాటినుంచే ఎండలు దంచి కొడుతున్నాయి. బయట తిరగాలంటే బయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం పూట ఎండలు భగభగ మంటున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్లాంటి నగరాల్లో ఎండలు రోజు రోజుకు పెరుగుతూ పోతున్నాయి. మరికొన్ని రోజుల్లో ఈ ఎండలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ హైదరాబాద్ నగర వాసులకు షాక్ ఇచ్చే న్యూస్ చెప్పింది. వచ్చే రోజుల్లో ఎండలు తారాస్థాయికి చేరే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్తో పాటు తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు కూడా భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం, సోమవారాల్లో ఎండలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. ఆ తర్వాతి నాలుగు రోజులు అన్ని జల్లాలలో ఎండ తీవ్రత 40 డిగ్రీల వరకు ఉంటుందని పేర్కొంది. నిన్న నగరంలో అత్యధికంగా 39.6 డిగ్రీల ఉష్టోగ్రత నమోదైంది. ఆసిఫ్నగర్ ప్రజలు భారీ ఎండలకు అల్లాడిపోయారు. ఇక, గోల్కొండ, ముషీరాబాద్, చార్మినార్, బహదూర్ పుర, బండ్లగూడ, అంబర్పేట, మారేడ్పల్లి, హిమాయత్ నగర్, షేక్ పేట్, ఖైరతాబాద్, సైదాబాద్లలో గరిష్టంగా 39 డిగ్రీల ఉష్టోగ్రతలు నమోదు అయ్యాయి. అయితే, తెలంగాణలోనే గరిష్ట ఉష్టోగ్రతలు కుమరం భీం, కరీంనగర్ జిల్లాలలో నమోదు అయ్యాయి. ఆ రెండు జిల్లాల్లో శనివారం ఏకంగా 42.4 డిగ్రీల ఉష్టోగ్రత నమోదైంది.

**హైదరాబాద్కు ఆరెంజ్ అలెర్ట్ :** ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయికి చేరే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ హైదరాద్కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్తో పాటు అదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు కూడా ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక, ఉత్తర భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. కొన్ని చోట్ల 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జార?ండ్లోని దల్తోన్గంజ్ ప్రాంతంలో అత్యధికంగా 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆ తర్వాత ఈస్ట్ సింగ్ భూమ్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండలు ఎక్కువగా ఉన్న, పెరిగే అవకాశం ఉన్న ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు మధ్యాహ్నం పూట బయట తిరగటం మంచిది కాదని హెచ్చరించింది

**గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను**

# నివృత్తి చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్-1, 2, 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.

# లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది బీఆర్ఎస్

- శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు నేను సిద్ధం
- దమ్ముంటే అసెంబ్లీ లో చర్చ పెట్టు
- సీఎం రేవంత్ రెడ్డి కి హరీశ్రావు సవాల్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు తేల్చిచెప్పారు. శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు నేను సిద్ధం. దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టు అని రేవంత్ రెడ్డికి హరీశ్రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిండు. ఐయామ్ రెడీ.. ఉద్యోగాల భర్తీపై ఒక రోజు అసెంబ్లీలో చర్చ పెట్టు. ఒక లక్షా 62 వేల ఉద్యోగాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. డిపార్ట్మెంట్ల వారిగా లెక్క చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నా. కేసీఆర్ సాధించిన గొప్ప విజయం 95 శాతం లోకల్ రిజర్వేషన్లు. ఇవాళ గ్రూప్-1, 2, 3 పోస్టుల భర్తీలో అచ్చంగా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితం. కేసీఆర్ దూరదృష్టితో చేసిన ఫలితం అని హరీశ్రావు పేర్కొన్నారు. ఇవాళ నువ్వు 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన అంటవు. అసలు నువ్వు ఇచ్చింది ఆరేడు వేలు మించదు. కేవలం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చిండు.. ఉద్యోగాల కల్పన విషయంలో రేవంత్ రెడ్డి బోగస్ మాటలు మాట్లాడుతున్నరు. నువ్వు, రాహుల్ గాంధీ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మరి ఏమయ్యాయి ఈ రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. ఈ రాష్ట్ర నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించి ఎగ్గొట్టినందుకు క్షమాపణ చెప్పు. జాబ్ క్యాలెండర్ను జాబ్ లెస్ క్యాలెండర్గా మార్చినవ్. ఇందుకు నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పు. ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా వేయమని కోరితే నిరుద్యోగుల వీపులు కమిలేలా పోలీసులతో కొట్టించావు కదా..? ఇదేనా నీ ప్రజాపాలన. ఇప్పుడు నువ్వు, రాహుల్ గాంధీ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్దాం పదా.. గన్మెన్లు లేకుండా వెళ్లు.. ఎవరి వీపులు పగులగొడుతారో తెలుస్తది. నిరుద్యోగ యువతను ధర్నాలు చేస్తే, నిన్ను ప్రశ్నిస్తే కోచింగ్ సెంటర్ల ఏజెంట్లు అని అవమానపరిచావు రేవంత్ రెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు లేదా? వందేళ్ల ఓయూలో ఇలాంటి ఆంక్షలు ఎన్నడూ లేవు. ఇది ఇందిరమ్మ రాజ్యమా, ఎమర్జెన్సీ పాలనా? అని హరీశ్రావు నిలదీశారు.

# సీఎం గారూ. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారా..?

- అందుకు ప్రభుత్వ భూములే దొరికాయా
- యూనివర్శిటీ భూములు..భావితరాలకు ఆస్తులు
- ప్రభుత్వ వైఖరిపై ప్రధానికి వివరిస్తా
- హాస్టళ్ళు , గురుకులాలు స్వంత భవనాలు నిర్మించాలి
- 6వేల మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నాలో బీసీ నేత, ఎంపి ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః యూనివర్సిటీ భూములను వేలం వేస్తే సహించేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. వేలం పాటలో పాల్గొని ఆ భూములను దక్కించుకోవాలని చూసే వ్యాపారులను..విద్యార్థులు వదిలి పెట్టరని, తిరిగి ఆ భూములను విద్యార్థులు స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలి %-% ఇతర స్థలంలో ప్రభుత్వ భూములు వేలం వేసి అమ్మాలని చూస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు %-% హాస్టళ్ళు గురుకులాలు భవనాలు కట్టడానికి వినియోగించాలని, హాస్టళ్ళ అద్దె బకాయిలను చెల్లించాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జాతీయ బి.సి యువజన సంఘం అధ్యక్షులు జి.అంజి, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ ఆద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద వేలామందితో భారీ ధర్నా జరిపారు. ఈ భారీ ధర్నాలో వేముల రామకృష్ణ, అనంతయ్య, జి. మల్లేశ్ యాదవ్, ఎస్ రవికుమార్ యాదవ్ ,మణికంఠ, నిఖిల్, ఆశిష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ హాస్టళ్ళ నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్షం మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు %-% ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు %-% ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపేయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ/ఎస్సి/ఎస్టి కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, పేదలకు ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. పేదలకు పంచాలని కోరారు. ముఖ్యమంత్రి ఇప్పుడు గచ్చిబౌలి స్థలాలు అమ్ముతారు. విద్యార్థులు ఇలాగే నిశ్శబ్దం ఉంటే భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీలో 800 ఎకరాలు ఇతర భూములు అమ్ముతారు. అందుకే విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే పార్లమెంటులో చర్చ లేపుతామని హెచ్చరించారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు %-% సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చువుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలు బకాయిలు కూడా మూడు సంవత్సరాలను చెల్లించడం లేదు. ఖాళీ చేయమని యాజమాన్యాలు వత్తిడి తెస్తున్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



# గత పాలకుల అవినీతి బయటపెడతా

**ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టే కుట్రలు**

**బీఆర్ఎస్ పై మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర ఎస్ పాలకులపై తీ వ్ర స్థా ం ు ు లో విరుచుకుపడ్డారు. గత పాలకులు లక్ష కోట్ల రూపాయలు దో చ ు కు న్నార ని ఆరోపించారు. ఈ దో చ ు ు కొ ు న్న డబ్బులతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నట్లు బీఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తోందని, ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ను రెండు సార్లు తిరస్కరించారని స్పష్టం చేశారు. అయినా వాళ్లకు బుద్ధి రావట్లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఇది ధనిక రాష్ట్రమని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని చెప్పారు. అసలు నిజాలు బయటపడతాయని భయపడి కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడేందుకు కూడా వెనుకడుగేస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో బీఆర్ఎస్ శాసన సభ్యులు ఎప్పటికీ మారని దురహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ బయట బావ, బామ్మర్దులు తాము చెప్పినదే నిజమని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి కారణం గత పాలకులేనని, వాళ్ల నిర్లక్ష్యమే రైతులను ఈ స్థితికి నెట్టివేసిందని విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్ పాలనపై ఆయన చేసిన తీవ్ర విమర్శలు పెద్ద దుమారం రేపుతున్నాయి.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 17 మార్చి 2025

features@suryaa.com

## పాటకు పేరడీ



ఉరుముల మెరుపుల
తూరుపు మేఘంలా
చురచుర చూపులు
విసిరే నీ నేత్రం
పిడుగులు రాల్చిన
పడమర మబ్బుల్లా
దడదడ మంటూ
సాగును నీ గాత్రం
జడివాన లో గజగజలాడే
పిల్లి పిల్లల్లె తడబడుతున్నా..

నీ కోపం.. తీస్తుందే..
నా ప్రాణం
ఓ బుల్లి రాజూ... నాకోసం...
కాసేపూ.. మాటాపే
ఓ బుల్లి రాజూ..
స్పీడు లేని నెట్టల్లే
నీడ లేని పిట్టల్లే
జీవమేది నాలోనా
నువ్వు మాటలాపందే..
గాలిలేని బూరల్లే
లైక్ లేని రీలల్లే
మూలపడి ఉంటానే
నా గోల నేను పడతానే
డప్పు మోతల డీజే సౌండు ని
ఖాతరు చెయ్యని గట్టి పిండాన్ని
నీ ఒక్క అరుపు కి మాత్రం
బిత్తరపోతానే

నీ కోపం.. తీస్తుందే..
నా ప్రాణం
ఓ బుల్లి రాజూ... నాకోసం...
కాసేపూ.. మాటాపే
ఓ బుల్లి రాజూ..

తండేల్ సినిమాలో ' బుజ్జి తల్లీ ' పాటకు పేరడీ (అలిగిపోయి,మాట్లాడడం మానేసిన హీరోయిన్ తో హీరో పాడిన ఆ పాట 'బుజ్జితల్లీ '. కానీ నిజానికి ఏ బుజ్జితల్లి, చిన్ని తల్లి,బుల్లి రాజు అలిగితే మాట్లా డ్డం మానరు.అదే పనిగా అరుస్తారు.కాబట్టి ఇలా ఉండాలి మరి. ఏమంటారు?)

**డా. డి వి. జి. శంకర రావు,**
**మాజీ ఎంపీ, 944083691.**

## మా'విడాకులు'

మంచేదో చెడేదో తెలీని వేళ
కళ్లను మైకం పొర కమ్మేస్తుంది..
రెక్కలొచ్చిన సీతాకోకచిలుకల్లా
నేటి యువత ఎగిరిపోతోంది..
గడపకు తోరణం కట్టకుండానే
గుంభనంగా తాళి కట్టేస్తున్నారు
తూతూమంత్రమైపోయింది పెళ్లి
మోజు తీరాక విడాకుల లొల్లి
ఇది ప్రేమ పెళ్లిలో ఒక కోణం!
ప్యాకేజీల కోసం పాకులాడి
ఏళ్లకు ఏళ్లు పిల్లల్ని ముదరబెట్టి



నచ్చకపోయినా బెదరగొట్టి
మూడుముళ్లేయిస్తున్నారు తల్లులు
కంప్యూటర్లతో కాపురం చేసే
జంటలు
పిల్లల్ని కనడం లేదన్న మిషతో
చివరికి విడాకుల బాట పట్టించి
చేజేతులా కాపురాలను
కూల్చుతున్నారు
గుమ్మానికి కట్టిన మావిడాకులు
ఎండకుండానే
విడాకుల కోసం కోర్టు
మెట్లెక్కడం దారుణం!

**-శర్మ సీహెచ్.,**
**9440587567**

## సమయమా..!

గడియ గడియలో ఆరాటం
అలసటెరుగని
పయనంతో పోరాటం
అభిప్రాయ భేదాలే అన్నిన్నా
అంగలార్చకు దేనికిన్ను
జత కలిసిన తోడు
చివరిదాకా నిలువదెన్నాళ్లో...
కనపడని కీడు వెంటపడిన
కంటతడికి కరుగవు
బాధల బరువులు
సమయమా..!




కాస్త నీ చిరునామా
చెప్పమ్మా
చితిలో చేర్చబడక
మునుపే చేయందిస్తా
నీకు..
అస్తమానూ నను కసు-
రుకొనక
నీ కౌగిటిలో
బంధించుకోవా....!!

**వాసి జ్యోత్స్న**
**9866843005**

### తెలుగు సాహితీవనం నిర్వహించిన

## "రాణీ పులోమజాదేవి కథా పురస్కారం -2025" పోటీ ఫలితాలు

ఈ పోటీకి 75 కథా సంపుటాలు వచ్చాయి. ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా " డా. విహారి మరియు అయోధ్యా రెడ్డి " వ్యవహరించారు. ఈ పోటీలో విజేతగా నిలిచి పురస్కారం అందుకోబోతున్న వారు "ఈతకోట సుబ్బారావు - పోడుగాలి".మరో రెండు పుస్తకాలు గౌరవ సన్మానం కు ఎంపిక అయ్యాయి. "తల్లి వేరు - నెల్లుట్ల రమాదేవి ", "బల్కావ్ - శ్రీఊహ " ఈ పురస్కారాన్ని తన తల్లి సినీ గీత రచయిత "కీ.శే. డా. రాణీ పులోమజాదేవి" పేరిట సంగీత దర్శకులు ప్రద్యోధన్ ఇస్తున్నారు. తెలుగు సాహితీవనం జూలై లో నిర్వహించే 8వ వార్షికోత్సవం సభలో ఈ పురస్కార సన్మా నాలు ఉంటాయి.

**నిర్వహణ : శాంతి కృష్ణ & టీం**

# కపిలాచార్యుడి తత్త్వజ్ఞానం, భక్తియోగం



**వనం జ్వాలా నరసింహారావు**

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి
పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

## శ్రీ మహాభాగవత కథ-27



కర్దమ ప్రజాపతి అరణ్యాలకు పోయిన తరువాత దేవహూతి కపిల మహర్షిని చూసి తనకు మోహాంధకారం నుండి బయటపడే ఉపాయం చెప్పమని అడిగింది. తల్లి వాక్యాలను విన్న కపిలుడుసమాధానంగా దేవహూతికి తత్త్వజ్ఞానం, భక్తియోగం తెలియ చేశాడిలా:

'సంసార బంధానికి కారణమైన చిత్తాన్ని శ్రీహరి మీద లగ్నం చేస్తే అది మోక్ష కారణం అవుతుంది. "నేను" అనే అహంకారం, "నాది"" అనే మమకారం మనస్సు నుండి విడివడినప్పుడు ప్రశాంతత కలుగుతుంది. సహనాన్ని కలిగి, సహృదయులై, శాంతమూర్తులుగా ఉంటూ, కర్మకా ఫలాలను విడిచి, నా పాదాలను ఆశ్రయించుకుని, నా గుణాలనే ధ్యానం చేస్తూ, నా కథలనే ప్రసంగిస్తూ, వాటిని వినడం వల్లే ఆనందాన్ని పొందుతూ ఉండేవారు పరమ భాగవతోత్తములు. నా లీలా విహారాలను చింతన చేస్తూ దానివల్ల పుట్టిన భక్తితో మనస్సు ఏకాగ్రత కోసం యోగ మార్గంలో సిద్ధిని పొందుతాడో అతడు "యోగి" అవుతాడు'.

వేదాలు ఈ జగత్తులోని పదార్థం తత్త్వాన్ని తెలియచేస్తాయి. దానికి అనుగుణమైన కర్మాచారాలకు దేవతలు తృప్తి పొందుతారు. ఏ ఫలాన్ని కోరకుండా చేసే భగవత్సేవ ముక్తి కంటే గొప్పది. "ఆత్మ" అనేది భూమికి-స్వర్గానికి మధ్య అనేకసార్లు తిరుగుతూ ఉంటుంది. ఎవరైతే నన్ను ఏకాగ్రతతో ధ్యానం చేస్తారో వారిని నేను సంసార సముద్రం నుండి తరింప చేస్తాను'.

'తత్త్వ గుణాలను ఎరిగిన మానవులు ప్రకృతి బంధాల నుండి విముక్తులవుతారు. పరమాత్మ అనాది. సత్వరజస్తమోగుణాలు లేనివాడు. ప్రకృతి గుణాల కంటే వేరైనవాడు. ప్రత్యక్ష స్వరూపుడు. స్వయం ప్రకాశకుడు. ప్రకృతి త్రిగుణాత్మికయై ప్రజా సర్గాన్ని సృజించడం ప్రారంభించింది. దానికి పురుషుడు మోహాన్ని పొందాడు. ప్రకృతిని ఆశ్రయించాడు పురుషుడు. ఆ విధంగా ప్రకృతి-పురుషుల అన్యోన్యం కలిగింది. పురుషుడు సంసార బద్ధుడై స్వాతంత్ర్యాన్ని కోల్పోయాడు. ఈశ్వరుడు కేవలం సాక్షి మాత్రమే. ఆత్మకు కార్యకారణ కర్తృత్వాలు లేవు. అవి ప్రకృతి అధీనంలో ఉంటాయి. సుఖ దుఃఖాలు అనుభవించడం పురుషుడివి'.

'ప్రకృతి 24 తత్త్వాలతో కూడి ఉంటుంది. నేల, నీరు, నిప్పు, గాలి, నింగి...ఈ అయిదు పంచభూతాలు. గంధం, రసం, రూపం, స్పర్శ, శబ్దం.....ఈ అయిదు వాటి గుణాలు అంటే పంచ తన్మాత్రలు. చర్మం, నాలుక, కన్ను, ముక్కు, చెవి....ఈ అయిదు పంచ జ్ఞానేంద్రియాలు. వాక్కు,చేతులు, కాళ్లు, మలావయవం, మూత్రావయవం.....ఈ అయిదు పంచ కర్మేంద్రి యాలు. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం....ఈ నాలుగు అంతఃకరణ చతుష్టయం. ఇవన్నీ కలిసి 24 తత్త్వాలతో కూడిన "సగుణ బ్రహ్మ సంస్థానం" అనే పేరుతొ ఒప్పుతూ ఉంటుంది. కాలం అనేది 25వ తత్త్వం. పురుషుడు అనే శబ్దంతో ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నామో దానినే "కాలం" (ఈశ్వరుడు అని కూడా) అని అంటారు. భగవంతుడి చేష్టా విశేషాలు దేనివల్ల ఉత్పన్నమవుతాయో అదే "కాలం". ఆత్మమాయ కారణంగా ఈ జగత్తుకు కారణమైన ప్రకృతిలో పరమాత్మ తన వీర్యాన్ని ప్రవేశపెట్టగా ఆ ప్రకృతి హిరణ్మయమైన మహాత్తత్వాన్ని పుట్టించింది. ఆ తరువాత ఈశ్వరుడు తన సూక్ష్మ రూపంలో ప్రపంచాన్ని వెలిగిస్తూ తమస్సును హరించాడు'.

'వాసుదేవ వ్యూహం అనేది ఆకలిదప్పులు, శోకమోహాలు, జరామరణాలు అనే ఆరు ఊర్ముల నుండి విడివడిబీ ఐశ్వర్యం, వీర్యం, యశస్సు, శ్రీ, జ్ఞానం, వైరాగ్యం అనే ఆరు గుణాలతో పరిపూర్ణమైబీ సత్త్వప్రధానమైబీ స్వచ్ఛమై, శాంతమైబీ నిత్యమైబీ భక్తజన సేవ్యమై ఒప్పుతూ ఉంటుంది. మహత్తత్వం నుండి క్రియాశక్తి రూపమైన అహంకారం పుట్టింది. అది వైకారికం, తైజసం, తామసం అనే మూడు రకాలుగా ఉంటుంది. ఇందులో వైకారికాహంకారం అనేది మనస్సుకు, అయిదు ఇంద్రియాలకు, ఆకాశాది పంచభూతాల పుట్టుకకు, స్థానమై దేవతారూపంలో ఉంటుంది. తైజసాహంకారం బుద్ధి రూపంలోనూ, ప్రాణ రూపంలోనూ ఉంటుంది. ఇక తామసాహంకారం ఇంద్రియాలతో కలిసి ప్రయోజన మాత్రమై ఉంటుంది'.

'వైకారికమైన సాత్త్వికాహంకారాన్ని అధిష్టించి సంకర్షణ వ్యూహం ఉంటుంది. సంకర్షణ పురుషుడు పంచభూతాలతో, పంచేంద్రియాలతో, మనస్సుతో నిండి ఉంటాడు. కర్తృత్వం, కార్యత్వం, కారణత్వం అనే రప్ప భేదాలు కలిగి, శాంతత్వం, ఘోరత్వం, మూఢత్వం లక్షణాలతో ఉల్లాసంగా ఉంటాడు. సంకర్షణ వ్యూహం నుండే మనస్తత్వం పుట్టింది. దీనికి చింతన సహజం. అవి సామాన్య, విశిష్ట అనే రెండు చింతనాలు. వీటికే సంకల్పం, వికల్పం అని పేర్లు. ఈ రెండూ కామ సంభవాలే! దీన్నే ప్రద్యుమ్న వ్యూహం అని అంటారు'.

'తైజసాహంకారం వల్ల బుద్ధి తత్త్వం పుట్టింది. జ్ఞానం, ఇంద్రియానుగ్రహం, సంశయం, మిథ్యాజ్ఞానం, ఇంద్రియ నిశ్చయం, స్మృతి అనేవి బుద్ధి లక్షణాలు. తైజసాహంకారం వల్ల ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, క్రియాజ్ఞాన సాధనాలు ఏర్పడ్డాయి. ఈ అహంకారం వల్లే ప్రాణానికి క్రియాశక్తి, బుద్ధికి జ్ఞాన శక్తి కలిగి, అవి రెండూ కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాలను పనిచేయిస్తాయి'.

'తామసాహంకారం నుండి శబ్దతన్మాత్రం పుట్టింది. దీన్నుండి ఆకాశం ఏర్పడింది. ఆకాశం వల్ల శ్రోతేంద్రియం పుట్టింది. శ్రోతం శబ్దాన్ని గ్రహిస్తుంది. శబ్దం అర్థానికి ఆశ్రయమై, ఆ శబ్దాన్ని వినేవాడికి జ్ఞానం కలగడానికి కారణభూతం అవుతున్నది. శబ్దతన్మాత్రం వల్ల ఆకాశం ఏర్పడి, అది సకల జీవులకు అవకాశం ఇస్తూ, ఈ ఆత్మ ప్రాణానికి, ఇంద్రియాలకు ఆశ్రయమై ఉంటున్నది. ఆకాశం వల్ల స్పర్శను, స్పర్శ వల్ల వాయువు, ఆ వాయువు వల్ల స్పర్శను గ్రహించగల చర్మం పుట్టి స్పర్శజ్ఞానాన్ని కలిగించింది'.

'వాయువుకు కదలడం, కదిలించడం, వేరుచేయడం, కలపడం, ద్రవ్య నేతృత్వం, శబ్ద నేతృత్వం అనేవి లక్షణాలు. వాయువు వల్ల రూపం, దానివల్ల తేజస్సు పుట్టాయి. కంటితో చూసిన రూపానికి వృత్తులు: ఉపలంభకత్వం (అనుభవం కలగడం), ద్రవ్యాకార సమత్వం ((ద్రవ్యం ఆకారాన్ని ఉన్నదున్నట్లుగా చూపడం), ద్రవ్యోపసర్జనం ((ద్రవ్యం అప్రధానం కావడం), ద్రవ్య పరిణామ ప్రతీతి ( ద్రవ్యం మార్పు) తెలియచేయడం. తేజస్సుకు సాధారణ ధర్మాలు ద్యోతం, పచనం, పిపాస, ఆకలి, చలి. ద్యోతానికి ప్రకాశం, పచనానికి బియ్యం, పిపాసకు పాణం, ఆకలికి ఆహారం, చలికి శోషణం వృత్తులు'.

'తేజస్సు వల్ల రసతన్మాత్రం పుట్టింది. దాని వల్ల జలం పుట్టింది. రసం ఒక్కటే అయినా, భూత వికారం వల్ల వగరు, చెడు, కారం, పులుపు, తీపి, ఉప్పు అనే రుచులుగా మారింది. ఇక జల వృత్తులు అనేక రకాలుగా ఉంటుంది. జలం నుండి గంధతన్మాత్రం పుట్టింది. దాని వల్ల భూమి పుట్టింది. ముక్కు వాసనను గ్రహించేది అయింది. ఈ గంధం వాసన ఒకటే అయినా, అనేక రకాల వాటితో కలిసిన కారణంగా, మిశ్రమ గంధం అనీ, దుర్గంధం అనీ, సుగంధం అనీ, శాంతగంధం అనీ, ఉగ్రగంధం అనీ, ఆమ్లగంధం అనీ, అందులో కలిసిన పదార్థాల స్థితిగతులను బట్టి ఎన్నో విధాలుగా ఉంటుంది. ఆకాశం, వాయువు, తేజస్సు, జలం మొదలైన వాటిని విభజించడం, సకల ప్రాణులకు స్త్రీ-పురుష భేదాలతో దేహంగా ఉండడం లాంటివి పృధ్వీవృత్తులు'.

'ఇవి కాక పంచభూతాలకు అసాధారణ ధర్మాలున్నాయి. అవి వరుసగా: ఆకాశానికి శబ్దం (దీన్ని చెవి గ్రహిస్తుంది), వాయువుకు స్పర్శ (దీన్ని చర్మం గ్రహిస్తుంది), తేజస్సుకు రూపం (దీన్ని కన్ను గ్రహిస్తుంది), జాలానికి రసం (దీన్ని నాలుక గ్రహిస్తుంది), పృధ్వికి గంధం (దీన్ని ముక్కు గ్రహిస్తుంది). భూమికి ఆకాశంతో ఉన్న సంబంధం వల్ల, శబ్ద, స్పర్శ,రూప, రస, గంధాలు అసాధారణ గుణాలయ్యాయి'.

'మహత్తు, అహంకారం, పంచతన్మాత్రలు అన్నీ కలిసినా పురుషుడిని కల్పించడానికి అసమర్థమయ్యాయి. అప్పుడు సర్వేశ్వరుడు అందులో ప్రవేశించాడు. ఫలితంగా చైతన్యం లేని ఒక అండం పుట్టింది. అందులోనుండి విరాట్పురుషుడు పుట్టాడు. ఆ అండాన్ని పొదుపుకుని పృథ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం, అహంకారం, మహత్తు ఉన్నాయి. ఆ పొరలలో శ్రీమహావిష్ణువు విరాట్స్వరూపం వెలుగొందుతూ ఉన్నది. ఆయన ముఖం నుండి వాని, దానితో పాటు అగ్ని పుట్టాయి. ముక్కు నుండి ప్రాణాలు,ఘ్రాణేంద్రియం పుట్టాయి. ఘ్రాణేంద్రియం నుండి వాయువులు, ప్రాణవాయువులు ఆవిర్భవించాయి. ప్రాణవాయువుల నుండి కన్నులు, దాన్నుండి సూర్యుడు పుట్టారు. దాంట్లో ధ్యానం ఏర్పడగా చెవులు పుట్టాయి. దానివల్ల శ్రోతేంద్రియం, దిక్కులు పుట్టాయి. చర్మం వల్ల గడ్డం, మీసాలు మొదలైన రోమ సమూహం, ఓషధులు పుట్టాయి'.

'ఆ పైన మూత్రావయవయం దానివల్ల రేతస్సు, దాని వల్ల జలం పుట్టాయి. తరువాత గుదం, దానివల్ల అపానం జన్మించాయి. దానివల్ల మృత్యువు పుట్టింది. విరాట్పురుషుడి చేతుల వల్ల బలం, వాటివల్ల ఇంద్రుడు, పాదాల వల్ల గమనం, వాతి వల్ల ఉపేంద్రుడు జన్మించారు. నాడుల వల్ల రక్తం, దానివల్ల నదులు,జఠరం వల్ల ఆకలిదప్పులు, ఈ రెంటివల్ల సముద్రాలు పుట్టాయి. హృదయం వల్ల మనస్సు, దానివల్ల చంద్రుడు, బుద్ధి పుట్టారు. చిత్తం వల్ల బ్రహ్మ, క్షేత్రజ్ఞుడు కలిగారు. ఈ విధంగా ఆ అండం నుండి సృష్టికి కారణభూతుడైన పురుషుడు పుట్టాడు'.

'విరాట్పురుషుడిలో ఉదయించిన పంచ మహాభూతాలు, భూత తన్మాత్రలు, ఇంద్రియాలు, వాటి అధి దేవతలు వేర్వేరుగా ఉండిపోయాయి. విరాట్పురుషుడి కార్యమైనా శరీరాలు పుట్టడం అనేది జరగలేదు. జీవోత్పత్తి జరగలేదు. పురుషాంగం రేతస్సును పొంది కూడా సృష్టి కార్యాన్ని నిర్వర్తించలేక పోయింది. ఆ సమయంలో క్షేత్రజ్ఞుడు హృదయాన్ని అధిష్టానంగా చేసుకుని చిత్తంలో ప్రవేశించాడు. అప్పుడు విరాట్పురుషుడు నీటిమీద తేలాడుతున్న బ్రహ్మాండాన్ని పొంది సృష్టి ఆరంభించాడు. కార్యోన్ముఖుడయ్యాడు. క్షేత్రజ్ఞుడు అలా ప్రవేశించేసరికి దేవాది శరీరాలు ఒక్కసారిగా కదలడం ప్రారంభించాయి. అలాంటి విరాట్పురుషుడిని అందరూ ఎల్లవేళలా సేవిస్తుంటారు'.

'ప్రజల ఫలభేదం, సంకల్ప భేదం వల్ల భక్తియోగం సిద్ధిస్తుంది. అది కూడా అనేక విధాలుగా ఉంటుంది. తామసం, రాజసం, సాత్త్వికం అని భక్తి మూడు విధాలు. తోటివారిని హింసిస్తూ, ఆడంబరం, ద్వేషం, రోషం, అజ్ఞానం లాంటివి ప్రదర్శిస్తూ భేదబుద్ధితో పరమాత్మ మీద భక్తిని ప్రదర్శించే వాడు తామసుడు. వాడిది తామస భక్తి. అనేక ఇంద్రియ విషయాల నైపుణ్యాలను, సిరి సంపదలను, కీర్తి ప్రతిష్టలను కోరి పూజా ద్రవ్యాలతో పూజార్హుడైన విష్ణువును భజించడం రాజస భక్తి అవుతుంది. గతంలో చేసిన పాపాలను పరిహరించేది భగవద్భక్తి ఒక్కటే అనే పరిపూర్ణ నమ్మకంతో, మంగళకరమైన చరిత్ర కలవాడు భగవంతుడే అని భావించి, భక్తితో తాను చేస్తున్న సమస్తమైన పనులు భగవదర్పణ బుద్ధితో చేస్తూ, జనులకు హితమైన పనులు చేయడం సాత్త్విక భక్తి. ఎల్లప్పుడూ పరమేశ్వరుడిని విడవకుండా నిర్హేతుకంగా ఆయన కొరకే చేసే వ్రతమే గొప్ప భక్తి అని భావించాలి. అలాంటి భక్తియోగం వల్ల సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యాలనే ముక్తులు ప్రాప్తిస్తాయి. భగత్సేవ తప్ప ఇతర కర్మలు ఆచరించడానికి ఇష్టపడక పోవడమే "ఆత్యంతిక భక్తియోగం" అంటారు'.

'ఈశ్వరుడు జీవ స్వరూపాన్ని పొంది అందులో ప్రవేశిస్తాడు. అలాంటి ఈశ్వరుడిని యోగ మార్గంలో కానీ, భక్తిమార్గంలో కానీ, పురుషుడు పొందుతాడు. ఆ ఈశ్వరుడు ప్రకృతి-పురుషులతో కూడి కర్మలను చేస్తూ ఉంటాడు. ఆ ఈశ్వరుడే ప్రకృతి నుండి వేరై కర్మలను చేయనివాడుగా కూడా ఉంటాడు. అదే భగవంతుడి రూపం. భగవంతుడైన విష్ణువు యజ్ఞఫలాన్ని ఇచ్చేవాడు కాబట్టి సమస్త ప్రాణులను తన అధీనంలో ఉంచుకుని పరిపాలిస్తూ ఉంటాడు. ఈశ్వరాజ్ఞకు లోని ఈ సకల చరాచర ప్రపంచం నడుచుకుంటుంది. ఈ సకల ప్రపంచం భగవతుడి అధీనంలో ఉన్నది. భగవంతుడిని గుర్తించే శక్తి ఎవ్వరికీ లేదు'.

ఈ విధంగా శ్రీమన్నారాయణుడి అవతారమైన కపిలుడు తన తల్లైన దేవహూతికి తత్త్వజ్ఞానం, భక్తియోగం తెలియ చేశాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## మానవీయ విలువల బోధిని


**(పుచ్చ కుమారస్వామి - 9848483885)**

వర్తమాన యువ కవులలో కొంత గుర్తింపు పొందినవాడు కార్తీక రాజు. వృత్తి రీత్యా ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయుడు. చిన్నతనం నుండే కష్టాలతో సావాసం చేసినవాడు. శ్రమ విలువ తెలిసినవాడు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా, సమాజపరంగా తన అనుభవాలను, ఆలోచనలను, సంఘర్షణను కవిత్వంగా మలుస్తుంటాడు. తన మొదటి కవితా సంపుటి 'అలికిడి' ద్వారా విస్తరి నిండుగా పొందికగా తన కవిత్వాన్ని పేర్చి, విందుభోజనంలా మనముందుంచాడు. ఈ కవితా సంపుటిలో మొత్తం 63 కవితలున్నాయి. అన్ని కవితలూ చదువదగినవే. చదివిన వాళ్ళ మనసులను కదిలించగలిగినవే. కాల ప్రవాహాన్ని తట్టుకొని నిలబడగలిగినవే. అలికిడి అంటే శబ్దం. ఒక వ్యక్తి లేదా ఒక జీవి అస్థిత్వాన్ని తెలిపే సూచిక. తన కవిత్వ సంపుటికి 'అలికిడి' అనే పేరు పెట్టడం ద్వారా తాను అస్తిత్వంలో ఉన్నానని చెప్తున్నాడు రచయిత. తాను నినదించే మానవ విలువలే తన అస్తిత్వమని ప్రకటిస్తున్నాడు. ఇందుకు నిదర్శనం 63 కవితల్లో దాదాపుగా సగం కవితలు మనిషి, మానవ జీవనం, మానవీయ విలువలను కేంద్రీకృతం చేసుకున్నవవడం. ఈ పుస్తకం కవర్ పేజే పుస్తకం యొక్క ఆత్మను మనకు సాక్షాత్కారం చేస్తుంది. ఇందులోని కవిత్వం కవి వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

పుస్తకంలోని మొదటి కవిత 'రైతు జీవన చిత్రం'తో రైతును పంటచేనును కన్నబిడ్డలాగా ప్రేమించే తండ్రిలా ఆవిష్కరించిన కవి, చివరి కవిత 'ధర్మాగ్రహి' ద్వారా శ్రామికుల ఆగ్రహం ధర్మమైనదని, అది వంచనకు ఎప్పటికీ తలవంచదని ప్రకటించాడు. దీని ద్వారా కవిలో సున్నితమైన అంశాలకు స్పందించే గుణముందని, అన్యాయాన్ని నిర్భయంగా ఎదురించే తెగువా ఉందనీ తెలుస్తోంది. ఈ పుస్తకాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే సందర్భాన్ని బట్టి భావోద్వేగాలను కవిత్వం చేయడంలో కవి సమతుల్యతను సాధించాడని చెప్పవచ్చు.

ప్రపంచీకరణ వల్ల పల్లెల్లోని కులవృత్తులు క్రమంగా కనుమరుగవుతున్నవి. ఒకప్పుడు చెరువుల దగ్గర కళకళలాడిన చాకిరేవు ఇప్పుడు బోసిపోయినట్లున్నదని కవి తెలియజేస్తూ "వాషింగ్ మెషీన్ లో/ బట్టలు పోగులూడుతున్నట్టు/ చెదురుతున్న ఆశల గూడు / నేటి చాకిరేవు" అన్నాడు.

కొన్ని కులవృత్తులను బట్టి వివక్ష స్థాయి తీవ్రమవుతూ ఉంటుంది. ఇలాంటి వివక్షని ఎదుర్కొంటున్న వారిలో రజకులు ఒకరు. కులవృత్తులను వదిలివేయడం వల్ల వివక్షను రూపుమాపలేమన్నది సత్యం. వివక్ష లేని శ్రమైక జీవన సౌందర్యాన్ని, కొన్ని సాంప్రదాయాలను కాస్తో కూస్తో బ్రతికించుకోవాలని కవి ఆశిస్తున్నాడు. ఇదే కవితలోని మరో ఖండికలో "నేనెప్పటికీ గర్వంగానే చెప్పుకుంట/ మేం




రజకులమని/మాది రజక కులమని/ ఏం లేకున్నా/ మకిలి పోగొట్టే మనసైతే ఉన్నది గదా" అంటూ తాను రజక కులంలో పుట్టినందుకు సిగ్గుపడట్లేదని, బాధ పడట్లేదని, ఎంత పేదరికంలో మగ్గిపోతున్నా మకిలి (మురికి) పోగొట్టే వృత్తిలో ఉన్నందుకు గర్వపడు తున్నానని తెలియజేస్తున్నాడు. ఇక్కడ మనం ఇంకో కోణంలో అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే పేదవాడినైనప్పటికీ నాకు చెడు గుణం లేదని, మనిషన్నవాడు తనలోని చెడును వదిలించుకున్నప్పుడే అసలైన మానవత్వం పరిఢవిల్లుతుందని అంటున్నాడు.

ఇక ఈ కవిత చివరి ఖండికలో "స్వచ్ఛభారత్ లో వాడే తాటిచెట్టంత చీపుర్లెన్ని పడ్తయో/ గీ వ్యవస్థ మైల పోగొట్టడానికి/ దేశంలో ఎన్ని చాకిరిబండలకు చేతులు మొలవాల్నో/ గీ వ్యవస్థను బండకేసి కొట్టడానికి" అంటూ ఈ దేశంలో వేళ్ళూనుకుపోయిన కులవివక్ష, అవినీతి, లంచగొండితనం మొదలైన 'మైల'ను సమూలంగా నిర్మూలించాలనే ఆలోచనను వ్యక్తపరిచాడు. 'తెలుసుకోపో' అనే కవితలో మన సాంస్కృతిక వైభవమును మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేస్తాడు."ఇంకా అర్థం కాకపోతే/ ఓసారి మీ ఊరికెళ్ళు/ మీ నాయనమ్మను పిలిచి/ ఆవిడ ఒళ్ళో తల వాల్చుకుని కళ్ళు విప్పార్చుకొనే/ కాసేపు అలా ఉండు../ అంతే!!" అంటూ సుతిమెత్తగానే మందలిస్తాడు.

ఉమ్మడి కుటుంబాలున్న యింట్లో తాత, నాయనమ్మ, అమ్మమ్మ వంటి పెద్దలు పిల్లలకు ఎన్నెన్నో కథలు చెప్పేవారు. ప్రతీ కథలోని నీతిని బోధించేవారు. పిల్లలకు తెలియకుండానే వారి మూర్తిమత్వాన్ని పద్ధతిగా తీర్చిదిద్దేవారు. పిల్లల మస్తిష్కాలకు జీవన విలువలు అద్దేవారు. అందుకే కృత్రిమత్వం నిండిన చిన్న కుటుంబాలున్న వాళ్ళని వాళ్ళ నాయనమ్మ దగ్గరికి ఓసారి వెళ్ళిరమ్మన్నాడు. సంస్కృతి-సాంప్రదాయాల గురించి తెలుసుకొమ్మన్నాడు.

'ఋతుచక్రం - మానవ జీవిత చక్రం' అనే కవితలో మానవ జీవితంలోని ఒక్కో ముఖ్యమైన దశని ఒక్కో ఋతువుతో పోల్చాడు. శైశవ దశను వసంత ఋతువుతోనూ, కష్టాలను, నష్టాలను భరించే కాలాన్ని గ్రీష్మ ఋతువుతోనూ.. ఇలా ఒక్కో దశని ఒక్కో ఋతువుతో ముడిపెట్టి చెబుతూ, చివరి మరణ దశ గురించి "నెత్తురు ఆవిరై/ సత్తువ సన్నగిల్లి/ దేహ పుష్పం మట్టి ఒడిలో రాలిపోయే/ చివరి గడియంతా/ శిశిర ఋతువు' అన్నాడు.

**(మిగతా వచ్చేవారం)**

## పుస్తకాలతోటలో (30)

**డా: అమ్మిన@7729883223.**

మూస పద్ధతి తెలుగు బాలసాహిత్యానికి స్వస్తి చెబుతూ ఆధునిక కాలపు బాల్యానికి అచ్చంగా అందించాల్సిన అసలైన బాలసాహిత్యం అందిస్తున్న వారి సంఖ్య నేడు స్వల్పంగా ఉన్నది. ఆ అల్ప సంఖ్యాక సాహితీవేత్తల్లో ఒకరు నిండైన అక్షర అనుభవం, మెండైన సాహితీ కృషి కలబోసుకున్న విజ్ఞానమణి జె. శ్యామల, గ అక్షర లోకానికి సుపరిచితురాలైన జొన్నలగడ్డ శ్యామల గారు ఇటీవల వెలువరించిన తొలి బాలల కథా సంపుటి "సంతోషాల గాలిపటం". ముచ్చటగా 30 కథలు గల ఈ సంపుటిలోని ప్రతి కథ నేటితరం పిల్లలను అమితంగా ఆకర్షిస్తుంది కథల్లోనూ కథల్లోని పాత్రల్లో పిల్లలు తమను తాము దర్శించుకుని మురిసిపోవడమే కాదు ఆ దిశగా తమ ఆలోచనలు సాగిస్తారు,

సాధారణంగా తెలుగు బాల సాహిత్యం అనగానే అద్భుత రసంతో కలిసి నీతి,యుక్తి, కథలు మాత్రమే అనుకునే విధానం ఉండేది, అందుకు భిన్నంగా నేటి బాలలకు అత్యవసరమైన మనోవికాసం వ్యక్తిత్వ నిర్మాణం విజ్ఞాన సమాచారం కలగలిపి ఏకవాక్య సంభాషణలుగా సాగిన శ్యామల గారి కథలు నేటితరం వర్ధమాన రచయితలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి.

"నాటకం వేస్తున్నాం రారండి" నుంచి మొదలు "కొండ మనకు అండ" వరకు సాగిన ఈ కథల ప్రయాణం ఆసక్తి ఆధునికత కల బోసుకుని పసి మనసులకు హత్తుకుపోతుంది. వినాయక చవితి, హెూలీ, ఉగాది, వంటి మన సాంప్రదాయ పండుగలలోని పరమార్థాలను నేటితరం పిల్లలకు అర్థమయ్యేలా కథలుగా వ్రాయడంలో రచయిత్రి శ్యామల గారు శతశాతం విజయం సాధించారు. ఇక సంక్రాంతి పండుగలో భాగమైన గాలిపటం గురించి దానిలో దాగి ఉన్న విజ్ఞాన విశేషాలు వివరిస్తూ చివరిలో మనిషికి అవసరమైన క్రమశిక్షణ విచక్షణతో మనసును మంచి వైపు మళ్ళించి గాలిపటంలా ముందుకు సాగాలి, అనే మంచి నీతిని "గాలిపటమా పదపద" కథ ద్వారా అందించారు,

స్నేహం విలువల గురించి వినూత్నంగా తెలిపిన కథ




"స్నేహం తీరు" సాధారణంగా మంచి వారితోనూ ప్రతిభావం తులతోనే తమ పిల్లలు స్నేహం చేయాలి అనుకునే పెద్ద వారి ఆలోచనలు సరైనవి కాదని ప్రయోగాత్మకంగా తెలిపిన వాణి టీచర్ అందరూ అందరితో స్నేహం చేయాలి అనే చక్కని నీతిని ఎలా బోధించి పెద్దవారి ఆలోచనలో మార్పు తీసుకువచ్చిందో తెలియాలి అంటే ఈ "స్నేహం తీరు" కథ చదవాల్సిందే. మనకు తొందరపాటుతనం తగదని చెబుతూ వాసు చేసిన పని తో గోపి పడ్డ మానసిక అవమానం మాత్రమే కాక మనిషికి ఉండాల్సిన క్షమాగుణం పశ్చాత్తాప పద్ధతి గురించి "తొందర పాటు నిందలు" కథలో రచయిత్రి ఎంచక్కా చెప్పారు,

పిల్లల్లోని అంతర్గతంగా ఉండే ప్రతిభాపాటవాలు తెలుసుకొని ఆ రంగంలో వారికి సంపూర్ణ శిక్షణ ప్రోత్సహాలు అందించిన నాడు అద్భుత ఫలితాలు సాధించవచ్చు, కానీ అందరూ చేసే పనులో తమ మనసులోని కోర్కెలు తీర్చుకోవడం కోసమో, పిల్లలను ఒత్తిడి చేసి సంబంధిత చదువులు పనులు చదివించడం చేయించడం వల్ల ఎలాంటి ఫలితాలు రావనే సత్యం చాటిన మంచి కథ "పెద్దయ్యాక ఏమవుతానంటే!"

ఇలా ప్రతి కథ ఒక విలువైన విషయాన్ని కలిగి ఉండి తెలుగు బాలసాహిత్యం విలువ పెంచింది ఈ కథా సంపుటి.

దీనిలోని కథ వస్తువులే కాక కథల పేర్లు కూడా ఆసక్తిదాయకంగా ఆకర్షణీయంగా ఉన్నాయి, చెట్టు పుట్టినరోజు, దేశమంటే మట్టి కాదోయ్ ,ఉడత పాఠం, వంటి కథల పేర్లు అందుకు ఉదాహరణలుగా చెప్పాలి, ప్రతి కథకు అర్థవంతమైన అందమైన కథా చిత్రాలు వేసిన ఈవూరి రాజు గారి గీతల కృషి అభినందనీయం, ఔత్సాహిక కథా రచయితలతో పాటు ఆబాల గోపాలం అతి త్వరగా సొంతం చేసుకోవలసిన నేటితరం విలువైన పుస్తకం ఇది.

సంతోషాల గాలిపటం (బాలల కథలు) రచన : జొన్నలగడ్డ శ్యామల, పేజీలు: 95, ధర: 150/-రూ, ప్రతులకు:- రచయిత్రి, ప్లాట్ నెంబర్ 255, ఇంటి నెంబర్:- 23-158, హెచ్,ఎం,టి శాతవాహన నగర్, కూకట్ పల్లి, హైదరాబాద్-500 072.

సూర్య
విజయవాడ
సోమవారం
17 మార్చి 2025
5

# బిజినెస్

## మహిళల కోసం నికాన్ ఇండియా 'త్రూ హర్ లెన్స్' సీజన్ 4 పోటీ




ఫోటోగ్రఫీలో మహిళల అపారమైన సహకారాన్ని గుర్తించి జరుపుకోవడానికి అంకితమైన పోటీ "త్రూ హర్ లెన్స్", సీజన్ 4ను ప్రారంభించినట్లు నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ పోటీ మార్చి 31, 2025 వరకు సమర్పణల కోసం తెరిచి ఉంటుంది, మహిళా నిపుణులు మరియు ఔత్సాహికులు ఇద్దరూ పాల్గొని వారి ప్రత్యేక దృక్పథాలను మరియు సృజనాత్మక కథ చెప్పడాన్ని ప్రదర్శించమని ఆహ్వానిస్తున్నారు. నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ, "నికాన్‌లో, మహిళా నిపుణులు ఇమేజింగ్ ప్రపంచానికి ఒక ప్రత్యేకమైన బలాన్ని మరియు వ్యక్తిత్వాన్ని తీసుకువస్తారని మేము విశ్వసిస్తున్నాము. 'త్రూ హర్ లెన్స్' సీజన్ 4 ద్వారా, పరిశ్రమకు విశేషమైన కృషి చేసిన విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన మహిళల స్వరాలు మరియు కథలను విస్తరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పోటీ సృజనాత్మక వ్యక్తీకరణ మరియు కథ చెప్పడానికి ఒక వేదికగా పనిచేస్తుంది, దాని అత్యంత లోతైన క్షణాలలో అందాన్ని సంగ్రహిస్తుంది. వారి విజయాలను జరుపుకోవడం, ఆశావహులైన ప్రతిభను ప్రేరేపించడం మరియు మహిళలు మన ప్రపంచంలోని దృశ్య కథనాలను సమాన స్థాయిలో రూపొందిస్తున్నారనే వాస్తవాన్ని బలోపేతం చేయడం మా లక్ష్యం. కెమెరా వెనుక ఉన్న మహిళల శక్తిని గౌరవిద్దాం - ఎందుకంటే ప్రపంచం వారి లెన్స్ ద్వారా మరింత స్ఫూర్తిదాయకంగా కనిపిస్తుంది." అని అన్నారు.

## గెలాక్సీ ఎఫ్16 5జి విడుదల చేసిన సామ్‌సంగ్




గురుగ్రామ్: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్ ని ప్రసిద్ధ గెలాక్సీ ఎఫ్ సిరీస్ పోర్ట్ ఫోలియోను విస్తరిస్తూ, గెలాక్సీ ఎఫ్16 5జిని విడుదల చేసినట్లు వెల్లడించింది. గెలాక్సీ ఎఫ్16 5జి అద్భుతమైన సామోలెడ్ ఈడి డిస్ప్లే, 50 MP ట్రిపుల్ కెమెరా మరియు ఆరు తరాల ఆండ్రాయిడ్ అప్ గ్రేడ్‌లు మరియు ఆరు సంవత్సరాల భద్రతా నవీకరణల వంటి ఆహ్లాదకరమైన మరియు ఈ విభాగంలో అత్యుత్తమ ఫీచర్లను అందిస్తూ గెలాక్సీ ఎఫ్16 5జి గెలాక్సీ ఎఫ్ సిరీస్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది."గెలాక్సీ ఎఫ్16 5జి ఆవిష్కరణ, అర్థవంతమైన ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది, వినియోగదారులు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి సాధికారత కల్పిస్తుంది. గెలాక్సీ ఎఫ్16 5జి జెన్‌జి యొక్క వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ఇది రూపొందించబడింది. అసాధారణమైన వినియోగదారు అనుభవం కోసం పనితీరు, మన్నిక మరియు వినోదాన్ని సజావుగా మిళితం చేస్తుంది, "అని సామ్సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

## టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు.. సింగిల్ ఛార్జ్‌తో 500 కి.మీ

టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రిక్ కారు.. సింగిల్ ఛార్జ్‌తో 500 కి.మీ టాటా మోటార్స్ నుంచి మరో ఎలక్ట్రిక్ కారు మార్కెట్‌ను షేక్ చేయడానికి సిద్ధంగా ఉంది. కంపెనీ తన రాబోయే హారియర్ ఈవీ ప్రొడక్షన్-రెడీ వెర్షన్ను ప్రవేశపెట్టింది. ఈ కారు త్వరలో భారతదేశంలో అందుబాటులోకి రావచ్చు. ఇంతకుముందు ఈ కారు జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రదర్శించింది కంపెనీ. కానీ అప్పుడు ఇది కేవలం ఎగ్జిబిషన్ మోడల్ మాత్రమే. ఇప్పుడు టాటా ఈ కారును టెస్ట్ ట్రాక్లో నడపడం ద్వారా దాని సామర్థ్యాలను ప్రదర్శించింది.

ఈ హారియర్ ఈవీ కారు అద్భుతమైన డిజైన్‌తో రానుంది. దాని లుక్ పెట్రోల్ వెర్షన్‌ని పోలి ఉంటుంది. అయితే దీనిలో కొన్ని ప్రత్యేక మార్పులు చేసింది. ఇది పెట్రోల్ వెర్షన్ నుండి భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు దాని ముందు భాగంలో క్లోజ్డ్ గ్రిల్, కొత్తగా రూపొందించిన బంపర్ ఉన్నాయి. ఇది నిలువు స్లాట్‌లను కలిగి ఉంది. ఇవి మొదట కర్వ్ ఈవీలో కనిపించాయి. అలాగే ఇది ఎల్ ఈడీ లైట్లను కలిగి ఉంది. ఇవి స్వాగతం, వీడ్కోలు యానిమేషన్లతో వస్తాయి.

ఈ కారు డిజైన్‌ను మరింత మెరుగుపరచడానికి దీనిలో కొత్త స్టైల్ అల్లాయ్ వీల్స్‌ను ఏర్పాటు చేశారు. కారు వెనుక భాగం మునుపటిలాగే కనిపిస్తుంది. కానీ దీనికి కనెక్ట్ చేయబడిన ఎల్ఈడీ టెయిల్ లైట్లు ఉన్నాయి. ఇది కొద్దిగా భిన్నంగా ఉంటుంది. అలాగే, వెనుక బంపర్ కూడా పునఃరూపకల్పన చేయబడింది. ఇప్పుడు ముందు బంపర్ లాగా నిలువు స్లాట్ లకు సరిపోతుంది.


లోపలిభాగంలో టాటా హారియర్ ఈవిఎల్లే అవుట్ పెట్రోల్ వెర్షన్ని పోలి ఉంటుంది. క్యాబిన్ ముఖ్యాంశాలు వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేకు మద్దతు ఇచ్చే 12.3-అంగుళాల టచ్ స్క్రీన్




ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్. ఇందులో 10.25-అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్ రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 10-స్పీకర్ జెబిఎల్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ఏడు ఎయిర్బ్యాగులు, ఈబిడిఆ తో కూడిన ఏబిఎస్ , వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్ తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, టిపిఎంఎస్ ఏడాస్ వంటి ఫీచర్లు అందించింది.

## ఏఐ రేసులో గట్టి పోటీ

### . రెండు కొత్త మోడళ్లను లాంచ్ చేసిన బైదూ




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో గట్టి పోటీ నెలకొంది. ఏఐ రేసులో నిలబడేందుకు ఇప్పటికే అనేక సంస్థలు కొత్త మోడళ్లను పరిచయం చేస్తూ యూజర్లను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా చైనా అతిపెద్ద సెర్చింజిన్ బైదూ రెండు కొత్త కృత్రిమ మేధ మోడళ్లను లాంచ్ చేసింది. ఎర్నీ 4.5, %శ%1 అనే రెండు కొత్త రీజనింగ్ ఫోకస్డ్ మోడళ్లను తీసుకొచ్చినట్లు ఆదివారం తెలిపింది. అద్భుతమైన మల్టీమోడల్ సామర్థ్యంతో ఓఎర్నీ4.5 మోడల్ను తీసుకొచ్చినట్లు బైదూ తెలిపింది. అధునాతన భాషా సామర్థ్యాన్ని, ప్రతి విషయాన్ని అర్థం చేసుకొనే సత్తా, అద్భుతమైన మెమోరీ కలిగి ఉన్నాయని కంపెనీ పేర్కొంది. అధిక ఐక్యూ కలిగిఉందని వెల్లడించింది. ఈ మల్టీమోడల్ ఏఐ సిస్టమ్లు టెక్స్ట్, వీడియో, ఇమేజెస్, ఆడియోతో సహా వివిధ రకాల డేటాను ప్రాసెస్ చేయగలవని తెలిపింది. ఇక ఎక్స్1 మోడల్కు సమర్థవంతమైన విషయాన్ని అవగాహన చేసుకొనే సత్తా, ప్రణాళికలు రచించే సామర్థ్యాల్ని కలిగి ఉంటుందని తెలిపింది. ఇది స్వయంప్రతిపత్తిగా ఉపయోగించే ఫస్ట్ డీప్ థింకింగ్ మోడళ్లలో ఒకటి అని బైదూ పేర్కొంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) రంగంలో ఇప్పటికే పలు సంస్థలు తమ సత్తా చాటుతున్నాయి. చాట్బాట్ సేవలతో చాట్జీపీటీని సంచనలం సృష్టించింది. దీన్ని రూపొందించిన ఓపెన్ఏఐ సంస్థ అనతికాలంలోనే ప్రాచుర్యం పొందింది. తర్వాత మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా చైనాకు చెందిన స్టార్టప్ సంస్థ డీప్సీక్ (%ణవవజూంవవఎ%)ను తీసుకొచ్చిన ఈ రంగంలో గట్టి పోటీని నెలకొల్పింది. తక్కువ ఖర్చుతో లేటెస్ట్ ఏఐ మోడల్ను రూపొందిం టెక్ మార్కెట్ని కుదిపేసింది.

## ఫోన్‌పేతో ఇండ్ యాప్ స్టోర్ క్షమీ ఇండియా భాగస్వామ్యం

ఫోన్‌పేతో ఇండ్ యాప్ స్టోర్ క్ష మీ ఇండియా భారతదేశం డిజిటల్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కీలక భాగస్వామ్యంపై సంతకం చేశాయిది ఇండస్ యాప్ స్టోర్ క్షమీ ఇండియా డివైజ్‌లలో ముందే ఇన్‌స్టాల్ చేయబడుతుంది మరియు ఇప్పటికే ఉన్న అన్ని డివైజ్‌లలో గెటప్లను భర్తీ చేస్తుందిభారతదేశం యొక్క స్వదేశీ ఆండ్రాయిడ్ యాప్ మార్కెట్ ప్లేస్ అయిన ఇండస్ యాప్ స్టోర్, గ్లోబల్ టెక్నాలజీ పయనీర్ అయిన షియోమి ఇండియాతో బహుళ-సంవత్సరాల కూటమిని ఈరోజు ప్రకటించింది. ఈ సహకారం భారతీయ వినియోగదారుల కోసం రూపొందించబడిన స్థానికీకరించిన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి ఇండస్ యాప్ స్టోర్ మరియు షియోమి ఇండియా యొక్క భాగస్వామ్య నిబద్ధతను నొక్కి చెబుతుంది. భారతదేశంలోని అన్ని కొత్త Xiaomi స్మార్ట్‌ఫోన్‌లలో ఇండస్ యాప్ స్టోర్‌ను సమగ్రపరచడం ద్వారా మరియు ఇప్పటికే ఉన్న వాటిపై గెట్ యాప్‌లను భర్తీ చేయడం ద్వారా, ఇండస్ యాప్ స్టోర్ ప్రాప్యత, యాప్ ఆవిష్కరణ మరియు అతుకులు లేని వినియోగదారు అనుభవాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుం ది. భాగస్వామ్యం గురించి ఇండస్ యాప్ స్టోర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రియా ఎం నరసింహన్ మాట్లాడుతూ,"మీ ఇండియాతో మా భాగస్వామ్యం భారతీయ మొబైల్ వినియోగదారులు మరియు డెవలపర్ల కోసం సమాంతర యాప్ స్టోర్‌ను నిర్మించాలనే మా లక్ష్యం వైపు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మా స్థానికీకరించిన యాప్ డిస్కవరీ ప్లాట్ఫారమ్తో Xiaomi భారతదేశ పరిధిని కలపడం ద్వారా, మేము వినియోగదారులకు అతుకులు లేని, సాంస్కృతికంగా సంబంధిత అనుభవాన్ని అందిస్తూనే డెవలపర్‌ల కోసం అవకాశాలను సృష్టిస్తున్నాము. ఈ భాగస్వామ్యం భారతదేశం మొబైల్ యాప్‌లను ఎలా కనుగొంటుందో మరియు అనుభవిస్తుందో మార్చడానికి మా దృష్టికి ప్రారంభం మాత్రమే. అన్నారు.

మీ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీన్ మాథుర్ ఈ అభివృద్ధి గురించి ఇలా వ్యాఖ్యానించారు, "భారతదేశం యొక్క డిజిటల్ ఎకోసిస్టమ్ పెరుగుతూనే ఉంది, స్థానికంగా నడిచే యాప్ మార్కెట్ ప్లేస్‌కు డిమాండ్ ఎప్పుడూ క్లిష్టమైనది కాదు. మీ ఇండియాలో, మేము ఎల్లప్పుడూ 'మేక్ ఫర్ ఇండియా' ఆవిష్కరణలను విజయవంతం




చేస్తున్నాము మరియు ఇండస్ యాప్ స్టోర్‌తో ఈ భాగస్వామ్యం ఆ దిశలో ఒక వ్యూహాత్మక అడుగు. ఇండస్ యాప్ స్టోర్‌ను మా పర్యావరణ వ్యవస్థతో ఏకీకృతం చేయడం ద్వారా, మేము వినియోగదారులకు అతుకులు లేని మరియు సుసంపన్నమైన యాప్ ఆవిష్కరణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, అదే సమ యంలో భారతీయ డెవలపర్‌లకు విస్తృత ప్రేక్షకు లను చేరుకోవడంలో మద్దతునిస్తాము. ఈ భాగస్వామ్యం భారతదేశంలో బలమైన మరియు సమగ్రమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, వినియోగదారులు మరియు డెవలపర్లకు ఒకే విధంగా సాధికారత కల్పించడంలో రెండు బ్రాండ్‌ల అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

## రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

### ఎన్టీఆర్, కోట్ల, నీలం, కాసు పేర్లను తొలగించే దమ్ముందా?

### దమ్ముంటే సీఎం నా సవాల్ పై స్పందించాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిం చడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించా లని ఉద్యమించి శాసనం చేయిం చినోడు. శ్రీరాములు లాంటోళ్లు 10 మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా?" అని మండి పడ్డారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. "ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరు తొలగించారు. మరి ఆ మూలాలున్న ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తొలగిస్తారా?"అని సవాల్ విసిరారు. బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బండి సంజయ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పై నిప్పులు చెరిగారు. ఇయాళ గోపి బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం సంతోషం. నాకు గ్రూపుల్లేవు. నాది ఒకటే గ్రూప్. బీజేపీ గ్రూప్. మోదీ గ్రూప్ మాత్రమే. మీరంతా అట్లనే ఉండాలి

సిరిసిల్ల కార్యకర్తలు పోరాట యోధులు. బీఆర్ఎస్ పాలనలో యువరాజు సిరిసిల్లకు వస్తుంటే అడుగడుగునా అడ్డుకుని ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఆ భయానికే యువరాజు తాను వచ్చే ముందు బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేసి జైలుకు పంపేటోడు. అయినా తెగించి కొట్లాడిన చరిత్ర బీజేపీ సిరిసిల్ల కార్యకర్తలదే... అధికారం ఉందని అరాచకాలు చేసే సంస్కృతి బీజేపీకి లేదు. నేను హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న. ఎక్కడైనా అరాచకంగా, అమర్యాదగా వ్యవహరించిన దాఖలాలున్నాయా? మనకు అధికారం శాశ్వతం కాదు... ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయి...వారి సమస్యలను పరిష్కరించడమే మన బాధ్యత. సిరిసిల్ల పార్టీ నాయకులను నేను చెబుతున్నా... గతంలో ఏం జరిగిందో వదిలేయండి. గతం గత:. క్రమశిక్షణతో వ్యవహరించాలి. కలిసిమెలిసి ఉండాలి. అట్లా కాకుండా అసమ్మతి రాజకీయాలు చేస్తే కన్న తల్లికి ద్రోహం చేసినట్లే. వాటిని ఇకపై ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాష్ట్రంలో బీజేపీకి మంచి వాతావరణం ఉంది. దయచేసి చెడగొట్టొద్దు. నేనే గొప్ప అని అనుకోవద్దు. బండి సంజయ్ లేకపోయినా పార్టీ నడుస్తది. బీజేపీ అండ లేకపోతే బండి సంజయ్ ను కూడా కుక్కలు కూడా దేకవనే సంగతిని గుర్తుంచుకోండి..అప్పులు తీర్చడానికి భూములను అమ్మేయాలనుకుంటోంది. హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీకి చెందిన 400 ఎకరాలను వేలం వేసి భావి తరాలకు భూములు లేకుండా చేస్తోంది. కాంట్రాక్టర్ల వద్ద 20 శాతం కమీషన్లు దండుకుంటోంది. కులగణన పేరుతో తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను ప్రభుత్వం సేకరించింది. రహస్య సమాచారమంతా అందజేస్తే ఆ డేటాను అధ్యయనం పేరుతో అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారు. ఇగ మనం బతుకతమా? అర్బన్ నక్సల్స్ చేతిలో మన డేటా పెడితే... తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తులు భద్రంగా ఉంటాయా? దోపిడీకి గురవుతాయా? వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యం లేదు. ఏదేమైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తాం అని అన్నారు.

## ఆంక్షల సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి

### పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ లు 13 మార్చి 2025 రోజున విడుదల చేసిన సర్క్యులర్ లో ఉస్మానియా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్స్, కళాశాలలు, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకులు ధర్నాలు,ఆందోళన కార్యక్రమాలు,నిరసనలు తెలపడం, నినాదాలు చేయకూడదని నిరంకుశ వైఖరితో సర్క్యులర్ విడుదల చేశారు. పైన పేర్కొన్న కార్యకలాపాలలో విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటే వారి పైన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని తెలపడాన్ని పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.

రాజ్యనిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఓయు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా,విద్యార్థి విధానాలపై ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని నింపి ప్రగతిశీల ఉద్యమాల వైపుకు నడిపించి ఓయూలో విద్యార్థుల సమస్యలను ప్రజాస్వామికంగా యూనివర్సిటీ అధికారులకు తెలియజేసే పద్ధతిని కూడా ఉక్కు పాదంతో నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది. ఎన్ని ఆంక్షలు విధించిన, ఎంత నిర్బంధం ప్రయోగించిన విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని తేల్చి చెప్పారు.

## కాంగ్రెస్ అంటేనే సంక్షేమం

### చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజం

### నియోజకవర్గ అభివృద్ధికి రూ 800 కోట్లకు పైగా నిధులిచ్చిన ప్రధాత రేవంత్ రెడ్డి

### స్టేషన్ ఘణపూర్ సభలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజమని మంత్రి సీతక్క తెలిపారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గానికి రూ.800 కోట్లకు పైగా నిధులిచ్చిన అభివృద్ధి ప్రధాత రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఆదివారం స్టేషన్ఘనపూర్లో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. కడియం శ్రీహరి పిలుపుతో మండు టెండను లెక్క చేయకుండా తరలివచ్చిన మహిళామణులందరికి పాదాభివందనాలు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం, కాంగ్రెస్ అంటేనే అన్ని రంగాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం, కాంగ్రెస్ అంటేనే పేదలకు కూడు గూడు ఇవ్వడమని, వీటన్నింటిని రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. తెలంగాణ వస్తే ఇంటింటికో ఉద్యోగం అని టీఆర్ఎస్ రంగుల ప్రపంచాన్ని చూపింది. బీఆర్ఎస్ 10 ఏండ్లలో 84 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. కాని పది నెలల కాలంలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది. బీఆర్ఎస్ హయంలో ప్రజలకు లక్ష ఇండ్లు కూడా రాలేదు. అదే మా ప్రజా ప్రభుత్వం ఒకే సారి నాలుగన్నర లక్షల ఇండ్లకు మంజూరు చేసిందని చెప్పారు. మేము ఉద్యోగాలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కల్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు. ఇండ్లిస్తుంటే ఓర్వ లేకపోతున్నారు. బీఆర్ఎస్ అంటే మహిళలను అణగదొక్కడం, అట్టడుగు వర్గాలను అణచివేడం,. అహంకారాన్ని ప్రదర్శించడమని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణను చట్టబద్దం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే. వంద ఏండ్ల తర్వాత కుల గణన చేసి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా చట్టం చేయబోతున్నాం. మహిళా సంఘాలకు రూ.21, 600 కోట్ల మేరా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం కాదు...బస్సును నిర్వహించే అధికారం ఇచ్చి మహిళలను ఓనర్లుగా మార్చాం.



సోలార్ విద్యుత్ ప్లాంట్లు సొదరి మణులకు ఇస్తున్నాం. సొంత అన్నదమ్ములే అన్ని సార్లు ఆదుకోలేరు. అలాంటి రేవంత్ అన్న ఎల్లవేళలా మహిళా సంక్షేమం కోసం అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. రూ. 92 కోట్ల వడ్డీలను ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా సంఘాలకు విడుదల చేసి పెద్దన్నగా నిలిచారుబీఆర్ఎస్ హయంలో మహిళలకు దక్కాల్సిన 3500 కోట్ల వడ్డీలను ఎగ్గొట్టారు. పేరుకు 15 నోటిఫికేషన్లు వేసి ప్రశ్నపత్రాలు లీక్ చేసింది. బీజేపీకి కులం, మతం రాజకీయాలు తప్ప అభివృద్ధి పట్టదు. అధికారం కోసం జనాలను రెచ్చగొట్టడమే వారి పని. కాంగ్రెస్ ది త్యాగాల చరిత్ర. మహాత్మా గాంధీ నుంచి..రాజీవ్ గాంధీ వరకు దేశం కోసం ప్రాణ త్యాగం చేసారని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని దీవించాలిస్టేషన్ ఘణపూర్ అభివృద్ధి కి పాడుపడుతున్న కడియం శ్రీహరిని ఆశీర్వదించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఐపీఓ క్యాలెండర్.. మూడు సబ్స్క్రిప్షన్లు, రెండు లిస్టింగ్లు




దలాల్ స్ట్రీట్లో ఐపీఓల సందడి కాస్త తగ్గింది. నాలుగు వారాలుగా మెయిన్ బోర్డ్ నుంచి ఒక్క కంపెనీ కూడా పబ్లిక్ ఇష్యూకి రాలేదు. కేవలం ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి మాత్రమే పలు సంస్థలు ఐపీఓకి వచ్చాయి. అయితే వచ్చే వారంలో మాత్రం మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ నుంచి అరిసిన్ఫ్రా సొల్యూషన్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. మొత్తం మూడు సంస్థల సబ్స్క్రిప్షన్ వచ్చే వారంలో ప్రారంభం కానుంది. దీంతో పాటు ఇప్పటికే మార్కెట్ నుంచి నిధులు సమీకరణ పూర్తిచేసుకున్న రెండు సంస్థలు.. స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

**అరిస్ఇన్ఫ్రా సొల్యూషన్ లిమిటెడ్ :** ప్రధాన బోర్డ్ నుంచి వస్తున్న అరిస్ఇన్ఫ్రా సొల్యూషన్ లిమిటెడ్ (%ూతీఱంఱఅటతీు రాశీశ్రీబ్ఱశీఅం ూఱఎఱవఎ%) ఐపీఓ సబ్స్క్రిప్షన్ మార్చి 20న ప్రారంభం కానుంది. ఈ ఇష్యూను తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 2.86 కోట్ల తాజా వాటాలను జారీ చేయనున్నారు. ధరల శ్రేణిని ఇంకా కంపెనీ వెల్లడించలేదు. దీని సబ్స్క్రిప్షన్ మార్చి 25న ముగుస్తుంది. జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, నువామా వెల్త్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు.


**డివైన్ హీరా జ్యువెలర్స్ లిమిటెడ్ :** ఆభరణాల రిటైలర్ సంస్థ డివైన్ హీరా జ్యువెలర్స్ లిమిటెడ్ తన వ్యాపారా విస్తరణకు నగదు సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. మొత్తం రూ.31.84 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సబ్స్క్రిప్షన్ మార్చి 17న ప్రారంభమై 19న ముగుస్తుంది. ఇష్యూ ధర రూ.90గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా 35.38 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. మార్చి 24న ఇది దలాల్ స్ట్రీట్లో లిస్ట్ కానుంది. సమీకరించిన నిధుల్ని వ్యాపార విస్తరణకు ఉపయోగించనుంది.

**పారదీప్ పరివాహన్ లిమిటెడ్ :** లాజిస్టిక్స్, ట్రాన్స్పోర్టేషన్ కంపెనీ పారదీప్ పరివాహన్ లిమిటెడ్ సబ్స్క్రిప్షన్ మార్చి 17న ప్రారంభమై 19న ముగుస్తుంది. ఈ ఐపీఓస్టాక్ మార్కెట్ నుంచి రూ.44.86 కోట్ల నిధులను సమీకరిం చబోతోం ది. ఇష్యూలో భాగంగా 45.78 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.93- 98గా నిర్ణయించింది. మార్చి 24న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కానున్నాయి.లిస్టింగ్లు ఇవే.. పీడీపీ షిప్పింగ్ అండ్ ప్రాజెక్ట్స్ షేర్లు మార్చి 18న, కాస్టింగ్, ఫౌండ్రీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న సూపర్ ఐరన్ ఫౌండ్రీ షేర్లు మార్చి19న స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

## ఆర్థిక అవస్థలున్నా... అభివృద్ధిలో తగ్గేదేలే!

### ప్రతి క్షణం... వరంగల్ ప్రగతి కోసం రేవంతన్న పరితపన - స్టేషన్ ఘనపూర్ లో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసానికి... ప్రస్తుతం మనం ఎన్నో ఆర్థిక అవస్థలు ఎదుర్కొంటున్నామని... అయినా తాము రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కడా తగ్గడం లేదని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించి, పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆడబిడ్డల స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందజేశారు. మహిళాశక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు... ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు.., సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో మంత్రి సురేఖ ప్రసంగిస్తూ... ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం సీఎం రేవంతన్న పరితపిస్తున్నాడని చెప్పారు. అందుచేత, సీఎం రేవంతన్నకు తాము అంతా అండగా ఉంటామన్నారు. వరంగల్ ను సొంత ప్రాంతంలా చూస్తున్న సీఎం రేవంతన్నకు మంత్రి సురేఖ థ్యాంక్స్ చెప్పారు. గత ప్రభుత్వంలో స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లాలోని ఇతర



నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించారు. అయితే, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక... వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తన సహచర మంత్రి సీతక్క కూడా రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నరని ప్రశంసించారు. వరంగల్ రెండోవ రాజధాని లాగా అభివృద్ధి చేయడం తకెంతో సంతోషంగా ఉందన్నారు.

**వరంగల్ ను టూరిజం స్పాట్ గా డెవలప్ చేయండి :** వరంగల్ లో టూరిజం డెవలప్ మెంట్ కి మంచి అవకాశాలున్నాయని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాన్ని ఒక మంచి టూరిజం స్పాట్ లాగా డెవలప్ చేయాలని సీఎంను కోరారు.

రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ ఈ వరంగల్ అని ఆమె గుర్తు చేశారు. అయితే, ఇక్కడ ఏం చేయాలన్న ఆర్కియాలజీ డిపార్టుమెంటు వారు కొంచం సహకరించడం లేదని సీఎం దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయంపై దృష్టి సారించాలని సీఎంను మంత్రి సురేఖ కోరారు. రేవంతన్న మాట ఇస్తే తప్పరని.... పాత వరంగల్ ను కొత్తగా... సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హామీలు నేరవేరుస్తూ ముందుకు వెళ్ళుతున్నారని కితాబిచ్చారు.

నిన్న రేవంతన్న అసెంబ్లీలో ఇచ్చిన స్పీచును చూస్తే, కాంగ్రెస్ ఈ రాష్ట్రానికి ఏం చేస్తుందో... ఏం చేయాలనుకుంటుందో అందరికీ అర్థం అవుతుందని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు, టెక్స్‌టైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయని... వీటి కోసం రేవంతన్న ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

## మరోసారి రెచ్చిపోయిన ఎమ్మెల్యే గూడెం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పఠాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొన్ని రోజులుగా ఏదో ఒక వివాదంలో ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీపై మరోసారి రెచ్చిపోయి విమర్శలకు దిగారు. ఇప్పుడు ఎమ్మెల్యే వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి జిల్లా: పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్యే కామెంట్స్ చేశారు. గుమ్మడిదల మండలం ప్యారా నగర్ డంప్ యార్డ్ విషయంలో రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలవడానికి గ్రామస్తులు వచ్చారు. మీరు అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కదా .. డంప్ యార్డు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. తాను కాంగ్రెస్ అధికార పార్టీ కాదు పక్కా బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అసభ్యంగా మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సమయం దాటిపోయిందని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. .

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం పిరికిపందల చర్య అని ఆక్షేపించారు. రాజకీయ పరిపక్వత లేని వ్యక్తులు ఇది చేశారని మండిపడ్డారు. ఈ వివాదంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మహిపాల్ రెడ్డి మాట్లాడారు. దమ్ముంటే టైం చెప్పి రండి నేనంటో ఏంటో చూపిస్తానని వార్నింగ్ ఇచ్చారు. అధికారిక కార్యక్రమాలకు పార్టీ కార్యక్రమాలకు తేడా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యకర్తలను రెచ్చగొట్టి కాటా శ్రీనివాస్ గౌడ్ ఈరోజు దాడి చేయించారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నా చేయొచ్చు కానీ దాడులు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తాము తలుచుకుంటే మీరు బయట తిరగలేరు... రెండుసార్లు ఓడిపోయినా కాటా శ్రీనివాస్ గౌడ్కు బుద్ధి రాలేదన్నారు. భవిష్యత్తులో ఇలాగే చేస్తే తీవ్ర పరిణామాలుంటాయి. తప్పకుండా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఫొటోలు ఎవరివైనా పెట్టుకోవచ్చు... రాజకీయాలకు సంబంధం లేదని చెప్పారు. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్రమాల వెనుక కొందరు జిల్లా నేతలు ఉన్నారు. ఇంకా చెప్పాల్సింది చాలా ఉంది. సమయం వచ్చినపుడు ఖచ్చితంగా బయటపెడతానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

# సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్‌కు అస్వస్థత

### చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స!

చెన్నై: ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ అస్వస్థతకు గురయ్యారు. రెహమాన్ భారతదేశపు గొప్ప సంగీత స్వరకర్తలలో ఒకరు. అకస్మాత్తుగా ఛాతీ నొప్పి రావడంతో ఆయనను చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించినట్లు వార్తలు వచ్చాయి. అత్యవసర విభాగంలో చేరిన ఎ.ఆర్. రెహమాన్ యాంజియోగ్రఫీ చికిత్స పొందుతున్నారని, వైద్యుల బృందం ఆయనను నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.
కొన్ని రోజుల క్రితం లండన్ వెళ్లిన రెహమాన్ ఇటీవలే చెన్నైకి తిరిగి వచ్చాడు. ఈ పరిస్థితిలో, అతనికి అకస్మాత్తుగా ఛాతీ నొప్పి రావడంతో వెంటనే అపోలో ఆసుపత్రిలో చేర్పించారు కుటుంబసభ్యులు. లండన్లోని ఒక సంగీత కళాశాల కార్యక్రమంతో కలిసి ఎ.ఆర్. రెహమాన్ ఒక కచేరీని నిర్వహించారు. ఇందులో అతను ఇతరుల సంగీత అభిరుచులు, ప్రతిభను ప్రశంసిస్తూ పోస్ట్ చేశారు. ఎ.ఆర్. రెహమాన్‌కు ఛాతీ నొప్పి వచ్చిందని వార్తలు రావడంతో సంగీత అభిమానులు షాక్కు గురయ్యారు. ఆస్కార్ విన్నర్ త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు.
ఎ.ఆర్. రెహమాన్ కు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. ఆయన తమిళంలోనే కాదు, అనేక భాషల్లో పనిచేశారు. హిందీలో కూడా తన సంగీతంతో చాలా మందిని ఆకర్షించారు. అతను ఏదైనా చిన్న వాణిజ్య ప్రకటనకు సంగీతం సమకూర్చినా, అభిమానులు ఊపిరి బిగబట్టుకుని చూస్తారు. ఈ పరిస్థితిలో, ఆయనకు అకస్మాత్తుగా ఛాతీ నొప్పి వచ్చి ఆసుపత్రిలో చేరారనే వార్త అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఫలితంగా, ఎ.ఆర్. రెహమాన్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడానికి అందరూ సోషల్ మీడియాలో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.



కెరీర్ ప్రకారం A.R. రెహమాన్ సంతోషంగా ఉన్నారు. కానీ అతని వ్యక్తిగత జీవితంలో సమస్య తలెత్తింది. 29 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత, రెహమాన్ అతని భార్య సైరా బాను 2024లో విడిపోయారు. స్వయంగా, తాను, రెహమాన్ విడిపోయామని సైరా బాను న్యాయవాది వందనా షా ద్వారా ప్రకటించారు. అయితే ఎ.ఆర్. రెహమాన్ జీవితంలో విడాకులకు చోటు లేదని అందరూ అనుకున్నారు. భార్యాభర్తలిద్దరూ ఎంతగా అన్యోన్యంగా ఉండేవారు.

# నేను విమర్శలను స్వాగతిస్తున్నా

- ప్రధాని మోడీతో లెక్స్ ఫ్రిడ్ మాన్ పాడ్‌కాస్ట్
- ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రధాని
- రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు పై చర్చ
- గౌతమ బుద్ధుడు - మహాత్మా గాంధీ నడయాడిన భూమి భారతావని అని వ్యాఖ్యలు

వాషింగ్టన్ : ప్రధాని నరేంద్ర మోదీ మరో పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అమెరికాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు, పాడ్ కాస్ట్ హోస్ట్ లెక్స్ ఫ్రిడ్ మాన్ దీన్ని నిర్వహించారు. మోదీ స్వయంగా ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతిలో భారతదేశం యొక్క పాత్ర గురించి చర్చిస్తూ, “మేము శాంతి గురించి మాట్లాడినప్పుడు, ప్రపంచం మన మాట వింటుంది ఎందుకంటే భారతదేశం గౌతమ బుద్ధుడు మరియు మహాత్మా గాంధీ యొక్క భూమి” అని మోడీ వ్యాఖ్యానించారు.
ప్రజాస్వామ్యంలో విమర్శల ప్రాముఖ్యతను కూడా స్పృశించిన ప్రధాని, “నేను విమర్శలను స్వాగతిస్తున్నానుబీ అది ప్రజాస్వామ్యానికి ఆత్మ అని నాకు గట్టి నమ్మకం ఉంది” అని పేర్కొన్నారు.
ప్రధాని మోదీతో తాను త్వరలోనే పాడ్కాస్ట్ నిర్వహిస్తానని ఫ్రిడ్‌మాన్ జనవరిలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీతో ఆయన పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూ నిర్వహించారు. అందులో తన చిన్ననాటి విషయాలు, హిమాలయాల్లో గడిపిన రోజులు, ప్రజాజీవితంలో తన ప్రయాణం సహా అనేక విషయాలను గురించి చర్చించినట్లు మోదీ పేర్కొన్నారు. ఇక, దీన్ని ఆదివారం విడుదల చేసిన ఫ్రిడ్మాన్ తెలిపారు. తన జీవితంలో అద్భుతమైన ఇంటర్వ్యూల్లో ఇది ఒకటి అని ఆయన వెల్లడించారు.
రష్యా మూలాలున్న ఫ్రిడ్ మాన్ అమెరికాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పరిశోధకుడు. 2018 నుంచి ‘లెక్స్ ఫ్రిడ్ మాన్’ పేరుతో పాడ్ కాస్ట్ లు నిర్వహిస్తున్నారు. సైన్స్, టెక్నాలజీ, స్పోర్ట్స్, రాజకీయ రంగాల్లోని ప్రముఖులతో ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలతో సహా అనేక మందిని ఇంటర్వ్యూ చేశారు. ఆయనకు యూట్యూబ్ లో 4.5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు.
ఇదిలా ఉండగా.. ప్రముఖ వ్యాపారవేత్త జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఇటీవల మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. అందులో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి అనేక అంశాలపై ఇరువురూ చర్చించారు.
ఆదివారం విడుదలైన లెక్స్ ఫ్రిడ్ మాన్ తో దాదాపు మూడు గంటలపాటు సంభాషణలో నిమగ్నమై, ఒక విదేశీ పౌరుడితో మొదటిసారి పోడ్‌కాస్ట్ ప్రదర్శనలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో భారతదేశ సంబంధాలపై తన ఆలోచనలను పంచుకున్నారు.
చర్చలో, మోదీ పాకిస్తాన్‌తో శాంతిని నెలకొల్పడానికి తన గత ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, “నా ప్రమాణ స్వీకారానికి నేను పాకిస్తాన్ ను ఆహ్వానించాను, కానీ శాంతి కోసం ప్రతి ప్రయత్నం శత్రుత్వం మరియు ద్రోహంతో ఎదుర్కొంది.” అయినప్పటికీ, పాకిస్తాన్ చివరికి శాంతి మార్గాన్ని ఎంచుకుంటుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, “పాకిస్తాన్పై జ్ఞానం ప్రబలుతుందని మరియు వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని మేము హృదయపూర్వకంగా ఆశిస్తున్నాముబీ పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతి కోసం కోరుకుంటారు.”



భారతదేశంలోని 1.4 బిలియన్ల ప్రజల నుండి తాను పొందిన బలం గురించి కూడా మోడీ మాట్లాడారు. “నా బలం నా పేరు ‘మోదీ’ కాదు, ఇది 1.4 బిలియన్ల ప్రజలు,” అతను ప్రపంచ నాయకులను కలిసినప్పుడు, అది భారతీయులందరి సమిష్టి శక్తిని సూచిస్తుందని నొక్కి చెప్పాడు. “నేను ప్రపంచ నాయకులతో కరచాలనం చేసినప్పుడు, అది మోడీ కాదు, 1.4 బిలియన్ భారతీయులు అలా చేస్తున్నారు.”అని అన్నారు.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవార్డు 2025 గెలుచుకున్న ఆర్‌బిఐ

- ఆర్‌బిఐపై ప్రధాని మోడీ అభినందనల హర్షం
- అంతర్గత ప్రవాహ మరియు సర్థి వ్యవస్థలను అభివృద్ధి చేసినందుకు ఫలితం అని ప్రశంసలు



న్యూఢిల్లీ : డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అవార్డు 2025ను ఆర్‌బిఐ అందుకోవటంపై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు.
**సోషల్ మీడియా వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ...**
ఆర్బిఐ ప్రయత్నాలను హైలైట్ చేశారు మరియు ఈ విజయం ప్రశంసనీయం మరియు సుపరిపాలనలో ‘న్యావేషన్ మరియు సమర్థత’ దిశగా సెంట్రల్ బ్యాంక్ ప్రయత్నాలను చూపుతుందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అభినందిస్తూ ఎక్స్లో తన పోస్ట్లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, “ప్రశంసనీయమైన విజయం, ఆవిష్కరణ మరియు పాలనలో సమర్థతకు ప్రాధాన్యతనిస్తుంది.
అనేక మంది జీవితాలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఉన్న భారతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కీలకమైన అంశంగా దోహదపడే డిజిటల్ ఆవిష్కరణలపై కూడా ప్రధాని మోదీ దృష్టి సారించారు.
“డిజిటల్ ఆవిష్కరణ భారతదేశం యొక్క ఆర్థిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కొనసాగుతుంది, తద్వారా లెక్కలేనన్ని జీవితాలకు సాధికారత కల్పిస్తుంది” అని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# నేటి నుంచే ‘రైసినా డైలాగ్’

- ప్రారంభించనున్న ప్రధాని మోడీ
- ‘కాల చక్ర - ప్రజలు, శాంతి, భూగ్రహం’ అనే థీమ్‌తో సదస్సు
- 125 దేశాల నుంచి 3,500 మందికిపైగా ప్రతినిధుల రాక
- ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వస్తుండటం ఎనలేని ప్రాధాన్యం
- యుద్ధం - కాల్పుల విరమణ గురించి చర్చించే ఆస్కారం



న్యూఢిల్లీ : భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ‘రైసినా డైలాగ్’ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం దిల్లీలో ప్రారంభించనున్నారు. దీనిలో 125 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఓఆర్‌ఎఫ్) నిర్వహిస్తోంది. ప్రపంచ రాజకీయ, ఆర్థిక అంశాలపై చర్చకు వేదికగా రైసినా డైలాగ్ సదస్సు నిలువనుంది. ‘కాలచక్ర - ప్రజలు, శాంతి, భూగ్రహం’ అనే థీమ్‌తో ఈసారి సదస్సును నిర్వహిస్తున్నారు. పదోసారి జరగబోతున్న ఈ సదస్సులో పాల్గొనే ప్రముఖుల జాబితాలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సాన్, అమెరికా జాతీయ నిఘా విభాగం డైరెక్టర్ తులసీ గబార్డ్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహా తదితరులు ఉన్నారు. ఈ సదస్సులో న్యూజిలాండ్ ప్రధాని కీలకోపన్యాసం చేయనున్నారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ తరుణంలో భారత్కు ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వస్తుండటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

**తైవాన్ నుంచి సైతం**
మునుపెన్నడూ లేని రీతిలో భారత్-తైవాన్ సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. ఈక్రమంలో తైవాన్ కు చెందిన ఓ సీనియర్ భద్రతా అధికారి సారథ్యంలోని టీమ్ కూడా ‘రైసినా డైలాగ్’ సదస్సుకు విచ్చేయనుంది. 125 దేశాలకు చెందిన మంత్రులు, మాజీ ప్రభుత్వాధినేతలు, మిలిటరీ కమాండర్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, విదేశాంగ వ్యవహారాల పరిశీలకులు సహా దాదాపు 3,500 మందికిపైగా ఇందులో పాల్గొని కీలక అంశాలను చర్చించబోతున్నారు. దాదాపు 20 దేశాల విదేశాంగ మంత్రులు ‘రైసినా డైలాగ్’లో పాల్గొంటారని సమాచారం. స్లోవేనియా, లగ్జంబర్గ్, లీచ్ టెన్ స్టీన్, లాత్వియా, మాల్దోవా, జార్జియా, స్వీడన్, స్లోవక్ రిపబ్లిక్, భూటాన్, మాల్దీవ్స్, నార్వే, థాయ్లాండ్, ఆంటిగ్వా, బార్బుడా, పెరూ, ఘనా, హంగరీ, మారిషస్ దేశాల విదేశాంగ మంత్రులు సదస్సుకు హాజరు కానున్నారు. క్యూబా డిప్యూటీ ప్రధానమంత్రి మార్టినెజ్ డియాజ్, ఫిలిప్పీన్స్ విదేశాంగ శాఖ మంత్రి ఎన్రిక్ ఎ.మనాలో సైతం దిల్లీకి వస్తున్నారు.

**ఈ ఆరు అంశాలపై ప్రధాన చర్చ**
‘రైసినా డైలాగ్’ సదస్సులో ప్రధానంగా 6 అంశాలపై మూడు రోజుల పాటు సమగ్రంగా చర్చించనున్నారు.
అంతర్జాతీయ సమాజంలో రాజకీయ అవాంతరాలు, సవాళ్లపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ మార్పులను ఎలా తట్టుకోవాలనే దానిపై చర్చ జరగనుంది.
ఆర్థిక, వాణిజ్య, రాజకీయపరమైన వ్యవహారాల్లో ప్రతిష్ఠంభన తొలగాలంటే, ఎవరు? ఎక్కడ? ఎలా? అనే మూడు అంశాలపై ప్రపంచ దేశాలు స్పష్టతకు రావాలి. ఈ దిశగా చర్చలు జరగనున్నాయి.
ఇది డిజిటల్ యుగం. ప్రపంచ దేశాల నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, వాటి ఉన్నతాధికారులు డిజిటల్గా సమన్వయం చేసుకునేలా వ్యవస్థల ఏర్పాటుపై చర్చ జరగనుంది.
ఉగ్రవాదం కట్టడిపై చర్చించనున్నారు. దీనిపై కలిసికట్టుగా పనిచేసేందుకు సరైన వ్యూహాలను సిద్ధం చేయనున్నారు. ప్రగతి పయనంలో కలిసికట్టుగా నడవాలనే భావనపై వివిధ దేశాల ప్రతినిధులు చర్చించనున్నారు. ఇందుకోసం కొత్త ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు.
ప్రపంచ శాంతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించే అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు. ఇందుకు దోహదపడే సంస్థలు, ప్రతినిధులకు ప్రోత్సాహం, వారిని సమన్వయం చేయడంపై దృష్టి పెడతారు.

## పాక్ ఆర్మీని చావు దెబ్బ తీసిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ

- వరసగా దాడులు చేస్తూ పాకిస్తాన్‌కి ముప్పతిప్పలు పెడుతున్న బీఎల్‌ఏ
- సైనిక కాన్వాయ్ లక్ష్యంగా దాడి, 90 మంది మృతి



పెషావర్ పాకిస్తాన్ సైన్యానికి బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే ట్రైన్ హైజాక్‌తో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని సవాల్ చేసింది. బెలూచిస్తాన్‌ని విముక్తి చేసేందుకు సాయుధ పోరాటం చేస్తున్న బీఎల్ఏ పాక్ ఆర్మీని ముప్పుతిప్పలు పెడుతోంది. నిజానికి బలూచ్ ప్రావిన్సులో కొన్ని ప్రాంతాల్లో తప్పితే, మరే ప్రాంతానికి కూడా పాక్ అధికారులు, సైన్యం వెళ్లలేని పరిస్థితి ఉంది. ఇప్పటికే జఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటనలో, బీఎల్ఏ డిమాండ్లకు పాక్ ప్రభుత్వం తలొగ్గకపోవడంతో 200 మందికి పైగా ఆర్మీ సిబ్బందిని చంపేసినట్లు బీఎల్ఏ ప్రకటించింది. ఇదెలా ఉంటే, తాజాగా క్వెట్టా నుంచి టఫ్తాన్ వెళ్తున్న పాకిస్తాన్ సైనికులు కాన్వాయ్పై జరిగిన దాడిలో కనీసం ఏడుగురు సైనికులు మరణించగా, 21 మంది గాయపడినట్లు అధికార వర్గాలు చెప్పాయి. అయితే, బీఎల్ఏ ఈ దాడికి బాధ్యత వహించినట్లు పేర్కొంది. 90 మంది సైనిక సిబ్బంది మరణించినట్లు చెప్పింది. ఏడు బస్సులు, రెండు వాహనాలతో కూడిన కాన్వాయ్పై బీఎల్ఏ ఐఈడీ బాంబులు, ఆర్పీజీలతో దాడులు చేసింది. కాన్వాయ్ని చుట్టుముట్టి దాడులు నిర్వహించింది. ఈ ఘటన తర్వాత గాయపడిన వారిని తరలించడానికి ఆర్మీ హెలికాప్టర్లను మోహరించింది. ఈ ప్రాంతంలో నిఘా కోసం డ్రోన్లను ఉపయోగిస్తోంది. “ఆదివారం బీఎల్ఏ చేసిన దాడిలో, బీఎల్ఏకి చెందిన ఫిరాయి యూనిట్ అయిన మజీద్ బ్రిగేడ్, కొన్ని గంటల క్రితం నోష్కిలోని ఆర్సీడీ హైవేపై రక్షన్ మిల్ సమీపంలో జరిగిన దాడిలో ఆక్రమిత పాకిస్తాన్ మిలిటరీ కాన్వాయ్ని లక్ష్యంగా చేసుకున్నాము. కాన్వాయ్‌లో 8 బస్సులు ఉన్నాయి. వాటిలో ఒకటి పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 90 మంది పాక్ సైనిక సిబ్బంది మరణించారు” అని బీఎల్ఏ ఒక ప్రకటనలో పేర్కొంది. దాడి జరిగిన వెంటనే బీఎల్ఏకి చెందిన ఫతే స్క్వాడ్ మరో బస్సుని చుట్టుముట్టింది. అందులో ఉన్న సైనిక సిబ్బందిని క్రమపద్ధతిలో తొలగించింది. మొత్తం శత్రువుల మరణాలు(పాక్ ఆర్మీ సిబ్బంది) 90కి చేరుకున్నట్లు చెప్పింది.

# నాగ్‌పూర్‌లో బుటిబోరి మరియు హింగ్నా ఫెసిలిటీ ప్రారంభం

- పూర్తి సర్వీస్ & సప్లయ్ హబ్‌ని విస్తరించిన జిఎంఎంసిఓ ఇండియా
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ మరియు గోవాలతో సహా విస్తృత నెట్‌వర్క్
- ప్రాజెక్టు ప్రారంభించిన నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ , మార్చి 16, 2025: సికె బిర్లా కంపెనీ జిఎంఎంసిఓ ఇండియా, నాగ్‌పూర్‌లోని బుటిబోరి మరియు హింగ్నాలో పూర్తి కార్యాచరణ మరియు సరఫరా కేంద్రాన్ని ఈరోజు ప్రారంభిం చినట్లు ప్రకటించింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ మరియు గోవాలపై దృష్టి సారించి, భారతదేశం అంతటా వినియోగదారులకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రపంచ స్థాయి మరమ్మత్తు, పునర్నిర్మాణం మరియు విడిభాగాల పంపిణీ కేంద్రాలను ఈ సమీకృత సౌకర్యాలు కలిగి ఉన్నాయి. కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ సౌకర్యాలను ప్రారంభించారు. 14 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న బుటిబోరి మరియు హింగ్నా సౌకర్యాలు అధునాతన సేవా అవస్థాపన, సమగ్ర భాగాలు మరియు యంత్ర పునర్నిర్మాణ సామర్థ్యాలు మరియు అధిక సామర్థ్యం గల విడిభాగాల గిడ్డంగిని అందించడానికి వ్యూహాత్మకంగా ఉన్నాయి-కస్టమర్ అవసరాల కోసం ఒక-స్టాప్ పరిష్కారాన్ని అందిస్తోంది. బుటిబోరి సౌకర్యాన్ని ప్రారంభించిన సందర్భంగా, Mr. GMMCO ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ వి మాట్లాడుతూ, “ఇది మాకు గర్వకారణం. గత దశాబ్దంలో, మేము స్థిరమైన వేగంతో అభివృద్ధి చెందుతున్నాము మరియు ఈ విస్తరణ కస్టమర్-మొదటి విధానం మరియు కార్యాచరణ సామర్థ్యానికి మా నిబద్ధతకు నిదర్శనం. మా వినియోగదారులకు సాధ్యమైనంత తక్కువ సమయంలో సరైన సేవను అందించడమే మా దృష్టి, మరియు బుటిబోరి మరియు హింగ్నా సౌకర్యాలు ఈ లక్ష్యాన్ని సాధించడంలో మాకు సహాయపడతాయి. భారతదేశం అంతటా మా ఉనికిని బలోపేతం చేయడానికి కంపెనీ MRC (మెషిన్ రీబిల్డ్ సెంటర్) మరియు CRC (కాంపోనెంట్ రీబిల్డ్ సెంటర్) సౌకర్యాలను మరింత మెరుగుపరిచింది. ఈ విస్తరణతో, భారతదేశ మౌలిక సదుపాయాల వృద్ధిని నడపడంలో మేము మా పాత్రను బలోపేతం చేస్తున్నాము. పరికరాల దీర్ఘాయువును మెరుగుపరచడం, పనికిరాని సమయాన్ని తగ్గించడం మరియు మైనింగ్, నిర్మాణం మరియు శక్తి & రవాణా వంటి కీలక రంగాలలో స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడం ద్వారా, మేము దేశ ఆర్థిక పురోగతి మరియు పారిశ్రామిక స్వావలంబనకు చురుకుగా సహకరిస్తున్నాము. ఈ విస్తరణ ద్వారా, మేము భారతదేశ మౌలిక సదుపాయాల వృద్ధికి గణనీయమైన సహకారం అందిస్తున్నాము మరియు మధ్య మరియు పశ్చిమ భారతదేశంలో మా ఉనికిని మరింత బలోపేతం చేస్తున్నాము. బుటిబోరి MRC సౌకర్యం, 10 ఎకరాల విస్తీర్ణంలో, 1,40,00 చ.కి. అడుగులు houseHub వేర్హౌస్ 30,000+ లైన్ వస్తువులను నిర్వహిస్తోంది మరియు నెలకు 45,000 లావాదేవీలను ప్రాసెస్ చేయాలని భావిస్తున్నారు. అధునాతన డిజిటలైజ్డ్ వేర్ హౌస్ మేనేజ్ మెంట్ సిస్టమ్స్ (WMS), ఆప్టిమైజ్ చేసిన స్టోరేజ్ లేఅవుట్‌లు మరియు డిస్ట్రిబ్యూటెడ్ ఇన్వెంటరీ స్ట్రాటజీతో కూడిన ఈ వేర్హౌస్ 24-48 గంటల విడిభాగాల డెలివరీని నిర్ధారిస్తుంది, వినియోగదారులకు పరికరాల సమయ సమయాన్ని మెరుగుపరుస్తుంది. 100 యంత్రాలను ఉంచగల స్టాక్‌యార్డ్. ఇది సంవత్సరానికి 150 యంత్రాలు మరియు 750 హైడ్రాలిక్ సిలిండర్లను పునర్నిర్మించే/రిపేర్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. అదనంగా, ఈ సదుపాయం సంవత్సరానికి 24,000 హైడ్రాలిక్ హోస్ అసెంబ్లీలను సమీకరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. హింగ్నా CRC సౌకర్యం, 4 ఎకరాలలో విస్తరించి, 74,000 చ.అ. అడుగులు కాంపోనెంట్ రీబిల్డ్ సౌకర్యం మరియు ఇంజిన్ & ట్రాన్స్మిషన్ టెస్ట్ బెంచ్‌లతో. ఇది పునర్నిర్మాణం/ఓవర్హాల్ 750 ఇంజిన్లు, ఏటా 400 ట్రాన్స్మిషన్లను కలిగి ఉంటుంది. అదనంగా, ఈ సదుపాయం ఎన్ ఏబిఎల్ గుర్తింపు పొందిన SOS ల్యాబ్‌ని కలిగి ఉంది, ఇది 2,10,000 ఉపయోగించిన చమురు నమూనాలను పరీక్షించగలదు, ఇది కండిషన్ మానిటరింగ్ మరియు ప్రివెంటివ్ రిపేర్ & మెయింటెనెన్స్ చేయడం కోసం వినియోగదారులకు సహాయపడుతుంది. 250౦ నైపుణ్యం కలిగిన సిబ్బంది, పరిశ్రమ-ప్రముఖ మౌలిక సదుపాయాలు మరియు సేవలు, విడిభాగాలు మరియు పునర్నిర్మాణ సామ ర్థ్యాల అతుకులు ఏకీకరణతో, బుటిబోరి మరియు హింగ్నా సౌకర్యాలు సేవా ప్రతిస్పందన సమయాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి, మరమ్మత్తు మలుపును తగ్గిస్తాయి, విడిభాగాల లభ్యతను మెరుగుప రుస్తాయి మరియు ప్రోయాక్టివ్ మెషిన్ హెల్త్ మేనేజ్‌మెంట్‌ను ప్రారంభి స్తాయి. ఈ ఇంటిగ్రేటెడ్ విధానం కస్టమర్‌లు మొత్తం యాజమాన్య వ్యయాలను తగ్గించడానికి, మెషిన్ జీవితాన్ని పొడిగించడానికి మరియు ప్రాజెక్ట్‌లు షెడ్యూల్లో ఉండేలా చూసుకోవడానికి సహాయపడుతుంది.



## ముంబై ఉగ్రదాడి సూత్రధారి హాఫీజ్ సయీద్ హతం?

- పాకిస్తాన్ వ్యాప్తంగా వైరల్ అవుతున్న న్యూస్
- గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో మరణించినట్లు ఊహాగానాలు



పాకిస్తాన్: ముంబై ఉగ్రదాడుల ప్రధానసూత్రధారి, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థ చీఫ్ హాఫీజ్ సయీద్ హతమైనట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ జీలం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన దాడుల్లో అతడి మేనల్లుడు అబూ ఖతత్ మరణించాడు. అయితే, కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హాఫీస్ సయీద్ రావల్పిండిలోని ఒక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, చికిత్స తీసుకుంటూ మరణించినట్లు పాకిస్తాన్ సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమంటున్నాయి. పాకిస్తాన్ ఆర్మీ కోర్ కమాండర్‌ని కలిసి వస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. మరణించిన అబూ ఖతల్ హాఫీస్ సయీద్‌కి ముఖ్య అనుచరుడు, లష్కరే తోయిబాలో కీలక వ్యక్తి. 2024 జూన్ 9న జమ్మూ కాశ్మీర్‌లోని శివ్ ఖోడి నుండి కాట్రాకు వెళ్తున్న బస్సుపై జరిగిన ఉగ్రవాద దాడిలో అబూ ఖతల్ ప్రధాన సూత్రధారి. ఈ ఘటనలో బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. ఇదిలా ఉంటే, భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హాఫీస్ సయీద్ కూడా మరణించినట్లు పాకిస్తాన్ సోషల్ మీడియా వ్యాప్తంగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఎక్స్ వేదికగా నెటిజన్లు ఈ విషయాన్ని చెబుతన్నారు.
అయితే, పాక్ అధికారులు మాత్రం దీనిని ధ్రువీకరించలేదు. కొన్ని నివేదికల ప్రకారం, దాడిలో అతడికి తీవ్ర గాయాలై, ఆస్పత్రిలో మరణించినట్లు పేర్కొంటున్నాయి. హాఫీస్ సయీద్ మేనల్లుడు అబూ ఖతల్ సింధి, అతడి డ్రైవర్‌తో కలిసి అక్కడికక్కడే మరణించినట్లు చెబుతున్నాయి. మరికొందరు మాత్రం రావల్పిండి ఆస్పత్రిలో మరణించినట్లు చెబుతున్నారు. ఇమ్రాన్ ఖాన్ పార్టీ PTIకి చెందిన ఒక నాయకుడు సమద్ యాకూబ్, ఈ పుకార్లకు మరింత ఆజ్యం పోశారు.
“నాకు ఉన్న సమాచారం ప్రకారం.. హాఫీజ్ సయీద్, అతని మేనల్లుడు దాడిలో మరణించారు” అని పేర్కొన్నారు. తన తండ్రి బాగానే ఉన్నాడని సయీద్ కుమారుడు తల్హాసయీద్ చెప్పినప్పటికీ, అతడి గొంతు దీనికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నాడు. హాఫీజ్ సయీద్ భారతదేశం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులలో ఒకడు, 26/11 ముంబై దాడులు మరియు పుల్వామా దాడితో సహా అనేక దాడులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. జాతీయ భద్రతకు అతన్ని పెద్ద ముప్పుగా పరిగణించి, భారత ప్రభుత్వం చాలా కాలంగా అతని అప్పగింతను కోరుతోంది. పాకిస్తాన్ అదే పనిగా భారత వాదనల్ని తప్పుపడుతోంది.

## అమెరికాలో తుఫాను విధ్వంసం


- తుఫాను ధాటికి 34 మంది మృతి
- టోర్నడోలు అమెరికాలోని కొన్ని ప్రాంతాలను అతలాకుతలం



వాషింగ్టన్ : అగ్రరాజ్యం అమెరికాలో తీవ్ర తుఫాను విధ్వంసం సృష్టించింది. భీకరమైన గాలులతో విరుచుకుపడి అనేక ఇళ్లను నేల మట్టం చేసింది. తుఫాను ధాటికి 34 మంది మరణించినట్లుగా సమాచారం. టోర్నడోలు అమెరికాలోని కొన్ని ప్రాంతాలను అతలా కుతలం చేశాయి. షెర్మాన్ కౌంటీలో దుమ్ము తుఫాను కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. మూడు కౌంటీలలో ఆరుగురు మరణించారని, ముగ్గురు తప్పిపోయారని మిస్సిస్సిప్పి గవర్నర్ టేట్ రీవ్స్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మంది గాయపడ్డారని వెల్లడించారు. టెక్సాస్ పాన్ హ్యాండిల్‌లోని అమరిల్లోలో దుమ్ము తుఫాను కారణంగా కారు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారని భద్రతా సిబ్బంది తెలిపారు. దేశవ్యాప్తంగా బలమైన గాలులు వీచడం వల్ల ఈ మరణాలు సంభవించాయి. 100కి పైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు కూడా తెలుస్తోంది. మిన్నెసోటాలోని పశ్చిమ ప్రాంతాలు, దక్షిణ డకోటాలోని తూర్పుప్రాంతాలకు మంచుతుఫాను హెచ్చరికను జాతీయ వాతావరణ సేవ జారీ చేసింది. 3 నుంచి 6అంగుళాల మంచు పేరుకుపోయే అవకాశం ఉందని తెలిపింది. శనివారం కూడా పెద్ద టోర్నడోలు సంభవించాయి. తూర్పు లూసియానా, మిస్సిస్సిప్పి నుంచి అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా పాన్ హ్యాండిల్ ప్రాంతాలు ప్రభావితమయ్యాయి.

# సునీతా విలియమ్స్‌కి ఆరోగ్య సమస్యలు..

- సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉండటంతో ఇబ్బందులు
- బేబీ ఫుట్, ఎముకల సాంద్రత నష్టం
- భూమిపైకి వచ్చిన కొన్ని నెలల పాటు తీవ్రమైన బాధ



వాషింగ్టన్ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)లో గత 9 నెలల నుంచి చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమి పైకి తిరిగి వచ్చేందుకు అంతా సిద్ధమైంది. నాసా-స్పేస్ ఎక్స్‌కి చెందిన క్రూ-10 ఐఎస్ఎస్‌ని చేరుకుంది. శుక్రవారం ఫ్లోరిడా నుంచి కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఫాల్కన్ -9 రాకెట్ ద్వారా క్రూ-10 అంతరిక్షంలోకి వెళ్లింది. రిటర్న్ జర్నీలో సునీతా విలియమ్స్ భూమికి పైకి వస్తుంది. అయితే, సుదీర్ఘ కాలం అంతరిక్షంలో గడపడం వల్ల సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతు న్నారు. వారు భూమి పైకి రావడం అత్యంత బాధతో కూడుకున్నది. వీరిద్దరికి “బేబీ ఫుట్” అని పిలిచే ఆరోగ్య పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. వ్యోమగామలు నెలల తరబడి అంతరిక్షంలో ఉండటంతో వారి పాదాలు శిశువుల పాదాల వలే మృదువుగా మారుతాయి. భూమిపై నడుస్తున్నప్పుడు మన పాదాల చర్మం గురుత్వాకర్షణ, ఘర్షణ కారణంగా మందంగా తయారవుతుంది. ఇది మనం నడిచేట పుడు చాలా నిరోధకతను తట్టుకుంటుంది. నొప్పి, అసౌకర్యం నుంచి రక్షిస్తుంది. నెలల తరబడి అంతరిక్షంలో ఉన్నవారు గట్టిపడిన చర్మం కోల్పోతారు. పాదాలు చాలా మృదువుగా తయారవుతాయి. మళ్లీ పాదాలు నార్మల్ స్థితికి వచ్చే వరకు కొన్ని వారాల నుంచి నెలల సమయం పట్టే అవకాశం ఉంది. మరో వైపు గురుత్వాకర్షణ శక్తి లేకపోవడంతో ఎముకల సాంద్రత కూడాగణనీయంగా తగ్గుతుంది. నాసా ప్రకారం, అంతరిక్షంలో సరైన చర్యలు తీసుకోకపోతే, ప్రతీ నెల వ్యోమగాములు ఒక శాతం డెన్సిటీని కోల్పోతారు. కండరాలు కూడా బలహీనపడుతాయి. ఫలితంగా భూమిపైకి వచ్చిన కొన్ని రోజుల వరకు వారు సాధారణంగా నడవలేరు. దీనికి అనేక నెలల శిక్షణ అవసరం అవుతుంది. ఇవే కాకుండా వ్యోమ గాముల రక్త పరిమాణం కూడా తగ్గిపోతుంది. గుండె గురుత్వాకర్షణ లేని కారణంగా రక్తాన్ని పెద్దగా కష్టపడి పంప్ చేయాల్సిన పని ఉండదు. శరీరంలో రక్తం ప్రవహించే విధానం కూడా మారుతుంది. కొన్ని ప్రాంతాల్లో నెమ్మదిస్తుంది. దీని వల్ల రక్తం గడ్డకట్ట వచ్చు. అంతరిక్షంలో గడపడం వల్ల అత్యంత ప్రమాదకరమైన రేడియేషన్‌కు గురికావడం జరుగుతుంది. భూమికి ఉన్న అయస్కాంత క్షేత్రం మానవులను రేడియేషన్ నుంచి రక్షిస్తుంది. అయితే, అంతరిక్షంలో ఉండే వారికి ఈ వెసులుబాటు ఉండదు. వ్యోమగాములు ప్రధానంగా మూడు రకాల రేడియేషన్‌కు గురవుతారని నాసా పేర్కొంది. వీటిలో భూమి యొక్క అయస్కాంత క్షేత్రంలో చిక్కుకున్న కణాలు, సూర్యుని నుండి వచ్చే సౌర అయస్కాంత కణాలు, గెలాక్సీ కాస్మిక్ కిరణాలు ఉన్నాయి.



## ఏపీ సర్కార్‌కు కేంద్రం షాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో కూటమి సర్కార్‌కు ప్రధాని మోడీ భారీ షాకిచ్చారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను నిరుత్సాహ పరుస్తూ ఓ కీలకమైన పథకానికి బ్రేక్ వేశారు. అసలే తెలంగాణ అభ్యంతరాల తో సతమతం అవుతున్న వేళ కేంద్రం నిర్ణయం ఏపీకి శరాఘాతంగా మారబోతోంది. మరోవైపు కేంద్రం నిర్ణయంతో తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్‌కు భారీ ఊరట లభించినట్లయింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు నిరాకరించింది. గత నెల 27న నిర్వహించిన ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఏపీ అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తుల అభ్యంతరాలు వ్యక్తం చేసింది. తాజాగా దీనిపై విడుదల చేసిన మినిట్స్‌లో పర్యావరణ అనుమతులు కోరే ముందు అక్కడ ఎలాంటి పనులు చేయలేదని పూర్తి ఆధారాల తో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. అదే సమయంలో తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ ఈ పథకాన్ని వ్యతిరేకిస్తూ చెన్నై లోని జాతీయ హరిత ట్రైబ్యునల్ లో కేసు వేశారు. ఇందులో ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు తొలిదశకు అనుమతులు అవసరం లేదని వాదించింది. దీంతో రెండో దశ పర్యావరణ అనుమతులకు మాత్రమే దరఖాస్తు చేసింది. దీనిపై స్పందించిన కేంద్ర పర్యావరణ శాఖ ఏపీ ప్రభుత్వం తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దరఖాస్తును తిరస్కరించింది. తద్వారా ప్రాజెక్టు కు పర్యావరణ అనుమతులు నిరాకరించింది. ఈ నిర్ణయం ఏపీ లో కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా మారగా.. అటు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ సర్కార్‌కు భారీ ఊరటనిచ్చింది. తమ ప్రభుత్వం నిరంతరాయంగా చేసిన ప్రయత్నాల ఫలితంగానే కేంద్రం ఈ ప్రాజెక్టు కు అనుమతులు నిరాకరించిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతర్ రాష్ట్ర నిబంధనలు ఉల్లంఘించి చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు నిరాకరించడం తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు మేలు చేస్తుందన్నారు మంత్రి.

# పవన్ ప్రసంగంపై ఘాటు విమర్శలు

- ప్రార్టీ ఉద్దేశాన్ని గురించి పవన్ పట్టించుకోవడం లేదు
- బీజేపి డైరెక్షన్‌లో ఆయన నడక, వ్యవహారం
- పీసీసీ అధినేత్రి షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంపై చెలరేగిన దుమారం ఇంకా తగ్గట్లేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సహా కూటమేతర పార్టీలన్నీ కూడా పవన్ కళ్యాణ్‌కు కౌంటర్ ఇస్తోన్నాయి. తెలుగుదేశం క్యాడర్‌ను సైతం తీవ్ర అసహనానికి గురి చేసిందా స్పీచ్. పవన్ కళ్యాణ్ ప్రసంగంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడారు. ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ భావజాలాన్ని ఆయన వ్యాప్తి చేస్తోన్నారంటూ మండిపడ్డారు. ఇలాంటి చర్యలను అడ్డుకుంటామని, హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. రెండు రాజయోగాలు.. ఈ రాశులకు అఖండ ధనయోగం తాజాగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల స్పందించారు. ఘాటు విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి ప్రశ్నించారు. బీజేపీ మైకం నుంచి బయటపడాలంటూ హితవు పలికారు. పార్టీని స్థాపించిన ఉద్దేశాన్ని కూడా పవన్ కళ్యాణ్ విస్మరించి ప్రవర్తిస్తోన్నారంటూ చురకలు అంటించారు. చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు పవన్ కళ్యాణ్ ఎప్పుడో నీళ్లొదిలేశారని, ఇప్పుడాయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అడుగుజాడలను ఆదర్శంగా తీసుకున్నారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నారంటూ మండిపడ్డారు. జనసేన పార్టీని ఆంధ్ర మతసేన పార్టీగా మార్చారంటూ విమర్శించారు వైఎస్ షర్మిల. జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి దాన్ని ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం అంటూ ధ్వజమెత్తారు. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర లో విభజించు.. పాలించు అన్నట్లుగా ఆయన వైఖరి ఉండటం విచారకరమని పేర్కొన్నారు.

## శవం దగ్గర పుట్టిన పార్టీ వైసీపీ

- మరో శవం తో అధికారం లోకి వచ్చింది
- జగన్ ను జనం ఛీకొట్టినా హత్యా రాజకీయాలు మానడం లేదు
- టీడీపీ కార్యకర్త హత్య పై నారా లోకేశ్ ఆగ్రహం
- రామకృష్ణ హత్య ను ఖండించిన పల్లా శ్రీనివాసరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యను మంత్రి లోకేశ్ ఖండించారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'వైసీపీ రాక్షస మూకల దాడిలో గాయపడి మృతిచెందిన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. ఈ దాడిలో గాయపడిన రామకృష్ణ కొడుకు సురేశ్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాను. ఒక శవం దగ్గర పుట్టి, మరో మృతదేహంతో అధికారం లోకి వచ్చిన వైసీపీ, జగన్మోహన్ రెడ్డిని జనం ఛీకొట్టారు. అయినా హత్యా రాజకీయాలు మానడం లేదు. నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తాం వైసీపీ రక్త చరిత్రకు టీడీపీ సైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం' అని లోకేశ్ పేర్కొన్నారు. రామకృష్ణ హత్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. వైసీపీని ప్రజలు తిరస్కరించినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదన్నారు.

## అమరజీవి ఆశయ సాధనకు కృషి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో అమరజీవి జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఆమె పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకుడు పది మంది ఉంటే ఏడాదిలోనే భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణదీక్ష చేస్తూ ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణకు కూడా ఎంతో కృషిచేశారన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశకల్పించాలని పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యంత్ర పరికరాలపై భారీ రాయితీలు

- 50 శాతం రాయితీ.. దరఖాస్తుల స్వీకరణ
- ఏపీ ఆగ్రోస్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వ్యవసాయం అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరించేందుకు రైతులకు యాంత్రీకరణ పరికరాలను అందచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) పథకం ద్వారా యంత్ర పరికరాల పై భారీ రాయితీలు అందించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేస్తోంది. కూలీల కొరతను అధిగమించటంతో పాటు సాగు పెట్టుబడి తగ్గుదల, దిగుబడుల పెంపుకు యాంత్రీకరణ పరికరాలు దోహదం చేస్తాయని అధికారులు చెబుతున్నారు. ముందుగా ఏ పంటకు ఏ యంత్రాలను వినియోగించాలి, ఒక్కొక్క యంత్ర వినియోగం పై రైతులకు అవగాహన కలిగించటంతో పాటు-పరికరాల కొనుగోలుకు ఆసక్తి గల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లోని ఎన్ఐసీ వెబ్ సైట్లోని వెబ్ అప్లికేషన్, మొబైల్ అప్లికేషన్ల ద్వారా దరఖాస్తు చేయవచ్చు. సమీపం లోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఎస్ఎంఏఎం పథకం కింద 50 శాతం సబ్సిడీ పై ఐదెకరాల లోపు వ్యవసాయం చేసే ఎస్సీ, ఎస్టీ, మహిళ, సన్న, చిన్న కారు రైతులకు పరికరాలను అందచేస్తున్నారు. ఒక కటుంబంలో ఒకరికి మాత్రమే సబ్సిడీ వచ్చేలా నిబంధన విధించారు. ఐదేళ్ళలో ఒకసారి మాత్రమే ఈ పథకం కింద పరికరాలు అందచేయనున్నారు. ఐదేళ్ల లోపు రాయితీ కింద పరికరాలు తీసుకుని ఉంటే మళ్ళీ దరఖాస్తు చేయటానికి అనర్హులు. సబ్సిడీ కోసం రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూనే దానికి సమాంతరంగా గడిచిన అరు సీజన్ల (రబీ, ఖరీఫ్)లో ఈ-క్రాప్లో నమోదైన రైతులకు ప్రాధాన్యతిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఏఐడీసీ) పర్యవేక్షన లో ఏపీ ఆగ్రోస్ ద్వారా రాయితీల పై రైతులకు పరికరాలు అందచేయనున్నారు. వ్యవసాయంలో కీలకంగా ఉపయోగించే ట్రాక్టర్ ఆధారిత స్ప్రేయర్లు, ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్, రోటా వేటర్, పవర్ వీడర్లు (5బీహెచ్ పీ), బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్స్, సాధారణ స్ప్రేయర్లను 50 శాతం సబ్సిడీకీ అర్హత కలిగిన రైతులకు ఎస్ఎంఏఎం పథకం ద్వారా అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 18 నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు

- పాత సాంప్రదాయానికి తిరిగి అంకురం చేస్తున్న సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో ఇటువంటి కార్యక్రమాలు జరపలేదు
- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- రామకృష్ణ హత్య ను ఖండించిన పల్లా శ్రీనివాసరావు



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఈ నెల 18 నుండి విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో ఉత్సాహపూరిత వాతావరణంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన అనంతరం టెన్నిస్ కోర్టు లో ఆదివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గతం లో ఈ సాంప్రదాయం ఉండేదని, గత ప్రభుత్వం శాసన సభ సంస్కృతి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారని ఆవేధన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మళ్లీ పాత సాంప్రదాయదాయానికి స్వాగతం పలకటం గొప్ప నిర్ణయన్నారు. మానవుడి దైనందిన జీవితంలో స్ట్రెస్, బిజీలైఫ్ నుంచి క్రీడాపోటీలు ద్వారా సేదతీరవచ్చన్నారు. అందుకనే ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం స్టేడియంలను అభివృద్ధి చేయనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చీఫ్ విప్ జీవీ అన్నారు. కూటమి ప్రభుత్వం పార్టీలతో సంబంధం లేకుండా అందరినీ క్రీడాపోటీలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. అందరూ వస్తారని ఆశిస్తున్నామని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు దాదాపు 12 రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి క్రికెట్, టెన్నిస్, టెన్నికాయిట్, త్రోబాల్, బాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, వంద మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, టెబుల్ టెన్నిస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈ నెల 20వ తారీఖున హరిత బెర్మ్ పార్క్ నందు బడ్జెట్ డిన్నర్ తో పాటు క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో టూరిజం పూర్తిగా దెబ్బతిందని, అలాగే స్పోర్ట్స్ ను సైతం పక్కన పడేశారని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆవేధన వ్యక్తం చేశారు. కాని కూటమి ప్రభుత్వం టూరిజం, స్పోర్ట్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మన రాష్ట్రం నుంచి ఒలంపిక్ బంగారు పతక సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందేలా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ దశాబ్దం క్రితం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించే సాంప్రదాయం ఉండేదని, మళ్లీ సీఎం చంద్రబాబు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం హర్షనీయమన్నారు. విపక్ష సభ్యులు కేవలం హెూదా కావాలి, మైక్ కావాలంటున్నారు కాని సభకు వస్తే తప్పకుండ వారికి మాట్లాడే అవకాశం ఇస్తామని, వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏపీఎల్ఏ సెక్రటరీ ప్రసన్న కుమార్, టీడీఎల్పీ ఇన్ ఛార్జి కోనేరు సురేష్, శాఫ్ ఏవో రమావత్ వెంకట రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం

- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- 12 నెలలు 12 కార్యక్రమాలతో 125వ జయంతి ఉత్సవాలు
- పొట్టి శ్రీరాములు స్ఫూర్తి తో 2047కి రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- శ్రీ పొట్టి శ్రీరాములు స్వగ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ నిర్మిస్తామన్న సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరావతి లోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లి లోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది**

జనం కోసం, తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమి పై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్ర లో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటు కు నాంది. బ్రిటిష్ వారు ప్రజలను ఇబ్బందులు పెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటిష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు లో పుట్టారు. పుట్టింది మద్రాసు లోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరు లోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాష వారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయం లో ప్రజలు పెద్దగా ముందుకురాలేదు. ఆ సమయం లో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజుల పాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టి శ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్ లో నెహ్రూ ప్రకటించారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం స్వపరిపాలన లోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానంను డిసెంబర్ 15న ఘనంగా నిర్వహించాం.' అని సీఎం అన్నారు.


**2047 నాటికి నెంబర్-1 రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం**

పొట్టి శ్రీరాములు త్యాగం తో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ ను 2047 నాటికి నెంబర్ వన్‌గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీ రాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమే.

**12 నెలలు.. 12 కార్యక్రమాలు**

ఈ రోజుకు 125వ జయంతి వేడుకల్లోకి అడుగుపెట్టాం. వచ్చే ఏడాది మార్చి 16 వరకు ప్రతినెలా ఒకటి చొప్పున 12 రకాల కార్యక్రమాలు చేపడతాం. అప్పటికి 125వ జయంతి ఉత్సవాలు పూర్తవుతాయి. ఈ ఉగాది నుంచి పీ4 విధానాన్ని అమలు చేస్తున్నాం. ఇది జయప్రదం చేస్తే సమజాంలో సుస్థిరత ఉంటుంది. పెద్దపెద్ద భవనాలు కడుతున్నాం.... కానీ పక్కనే ఉన్నవారికి కనీసం ఇల్లు కూడా ఉండటం లేదు. అందరం సమానంగానే పుడతాం. కానీ చదువుకుని కొందరు అవకాశాలు ఉపయోగించుకుని ఇంకొందరు ఊహించని స్థాయికి వెళ్లిపోతారు. ఊర్లో ఉండేవారు అక్కడే ఉండిపోతారు. అందుకే పేదలను పైకి తీసుకురావాలి. రాబోయే 5 ఏళ్లలో పేదరిక నిర్మూలనకు ప్రతివ్యక్తి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఇబ్బందిలేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. వైశ్యుల్లోనూ పేదలు ఉన్నారు. సమాజహితం కోసం అందరూ పని చేయాలి. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని మనం ముందుకు తీసుకెళ్లాలి. తెలుగు రాష్ట్రం కోసం ఆయన ఆత్మబలిదానం చేశారు. కనీసం తెలుగుజాతి కోసం మీరు పదిమందిని పైకి తీసుకురావాలి... పదిమందికి ఆయన త్యాగాలను వివరించి స్ఫూర్తి రావాలి.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మ.12:45 గంటల వరకు పరీక్ష జరగనుంది. పదహారు రోజుల పాటు జరగనున్న ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 6,49,275 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికోసం 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కాగా విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేర్చేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. పదో తరగతి హాల్ టికెట్ చూపించి ఏ బస్సులో నైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

suryachitramagazine@gmail.com



# వీర ధీర సూర టీజర్

## మార్చి 27న థియేట్రికల్ రిలీజ్

చియాన్ విక్రమ్, సేతుపతి, చిత్తా సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర సూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రస్టింగ్ గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్ కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్ ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో ఎస్.జె. సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు. విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్ గా, రివెంజ్ తీర్చుకునే ఇంటెన్స్ పర్సన్‌గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరమూడు పెర్ఫార్మెన్స్ కట్టుకున్నాయి. ఎస్.యు. అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు, థ్రిల్లింగ్ యాక్షన్, ఇంటెన్స్ డ్రామా బ్లెండ్ చేశారు. తేని ఈశ్వర్ ఐ.ఎస్.సి. సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతి ఫ్రేమ్ ఎక్సయిటింగ్ గా వుంది. జి.వి. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ విజువల్స్ ని మరింత ఎలివేట్ చేసింది.



# 'కోర్ట్' నన్ను గెలిపించింది.. సినిమాని తెలుగు ప్రేక్షకులు గెలిపించారు




నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్'- స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్ నిర్వహించింది. నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ రోజుదాక స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీంని గెలిచింది. తెలుగు ప్రేక్షకులు సినిమాని గెలిపించారు. కోర్ట్ సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో, టీం విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీలౌతున్నాను. ఈ వీకెండ్ ఒక పండగలా గడిచింది. రానున్న రోజుల్లో కోర్ట్ పేరు మారుమ్రోగుతుంది. సినిమాని ముందుకు తీసుకెలుతున్న అందరికీ పేరుపేరునా థాంక్ యూ. జగదీష్ ని చూసిన వెంటనే నమ్మకం కుదిరింది. నేను మొదటి చూసినప్పుడు ఎలా ఉన్నాడో పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి కూడా అంతే సింపుల్ గా వున్నాడు. ఇది గ్రేట్ క్యాలిటీ. ఇప్పటి నుంచే అసలు జర్నీ వుంటుంది. దినేష్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చాడు. ఈ కథలో విజువల్ చేసే మ్యాజిక్ ప్రతి ఫ్రేం లో కనిపిస్తుంది. ఆర్ట్ డైరెక్టర్ విట్టల్, ఎడిట్ కార్తిక్, మ్యూజిక్ విజయ్ అందరికీ థాంక్. విజయ్ మ్యూజిక్ ఈ సినిమాకి సూపర్ స్టార్. తన మ్యూజిక్ తో ఎమోషన్ తీసుకొచ్చాడు. నా ప్రొడక్షన్, వాల్ పోస్టర్ సినిమా టీం అందరికీ థాంక్ యూ. ప్రశాంతితో కలసి ఇలాంటి మంచి సినిమాలు చేయడం చాలా ఆనందంగా వుంది. దీప్తి అక్కకి ఈ సినిమాకి సంబధించి అన్ని అప్పగించాను. తను సినిమాని చాలా జాగ్రత్త చూసుకుంది. టీంకి ఒక అక్కలా అయిపొయింది. హర్ష గారు వెర్సటైల్ యాక్టర్. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. రఘు ఈ సినిమాకి బలం. పూర్ణ చారి అమెజింగ్ లిరిక్స్ రాశారు. ప్రేమ పాట సగం ప్రమోషన్స్ చేసింది. రోషన్ శ్రీదేవి బ్యూటీఫుల్ గా పెర్ఫార్మ్ చేశారు. ప్రభావతి గారికి, సుధాకర్ గారికి నేను ఫ్యాన్ ని. రోహిణి మా అమ్మ. ఆమెను చూస్తేనే బోలెడు పాజిటివిటీ వస్తుంది. శివాజీ గారు విజ్రుంభించి చేసిన సినిమాలో నేను పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. దర్శి తెలుగు సినిమా నసీరుద్దిన్.

# 'కన్నప్ప' స్వగ్రామంలోని శివాలయాన్ని సందర్శించిన

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నారు. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండు టీజర్‌లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా విష్ణు మంచు భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, కన్నప్ప టీంకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని సందర్శించారు. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు. కన్నప్ప చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ వంటి వారు నటించారు. ఈ చిత్రానికి స్టీఫెన్ దేవస్సీ అందించిన పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు శ్రోతల్ని అలరించిన సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళీ, హిందీ భాషల్లో కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.



# రాబిన్‌హుడ్ అద్భుతంగా వచ్చింది



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్ హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ..హాయ్ ఎస్ఆర్‌కెఆర్. మార్చి 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గారిని కోరుతున్నాను(నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఇది మా రవి గారు చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా వుంది. అందరూ రాబిన్ వుడ్ సినిమా చూడండి. మిమ్మల్ని డిస్సాపాయింట్ చేయదు. అందరికీ ఆల్ ది బెస్ట్'అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. మార్చి 28న సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చదువుకునే సమయంలో మంచి బ్రేక్ కోసం చూసే సినిమా ఇది. అందరికీ థాంక్ యూ'అన్నారు.

# కిస్ కిస్ కిస్సిక్ హిలేరియస్ ఎంటర్ టైనర్

'మోస్ట్ ఎవైటెడ్ హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'కిస్ కిస్ కిస్సిక్' ప్రామెసింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. శివ్ హరే దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శుశాంత్, జాన్య జోషి, విధి వంటి న్యూ ట్యాలెంట్ పరిచయం అవుతుండగా, విజయ్ రాజ్, మురళీ శర్మ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని గణేష్ ఆచార్య భార్య



విధి ఆచార్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన గణేష్ ఆచార్య స్వయంగా కొరియోగ్రఫీ చేస్తున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ వున్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్ లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం మార్చి 21న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.గణేష్ ఆచార్య మాస్టర్ మాట్లాడుతూ.. నన్ను, ఈ సినిమాని సపోర్ట్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ గారికి, రవి గారికి థాంక్ యూ. వారు నాకు చాలా ప్రేమని ఇచ్చారు. పుష్ప 1, పుష్ప 2 ఈ రెండు చిత్రాలు కలిపి దాదాపు ఐదేళ్ళ వాళ్ళ కంపెనీలో పని చేశాను. వాళ్ళతో వర్క్ చేస్తున్నపుడు ఫ్యామిలీతో వర్క్ చేసినట్లుగానే వుంటుంది. ప్రతిది ప్లాన్ గా చేస్తారు. ప్రతిది రెడీగా వుంటుంది. నేను వర్క్ చేసిన బెస్ట్ కంపెనీ ఇది. పుష్ప 'కిస్ కిస్ కిస్సిక్' సాంగ్ బిగ్ హిట్. ఇదే టైటిల్‌తో ఈ సినిమా మార్చి 21న వస్తోంది. ఇందులో చాలా బ్యూటీఫుల్ కాన్సెప్ట్ వుంది. యాక్షన్ రియల్ షతీస్ చేశారు. తొమ్మిది పాటలు వున్నాయి. న్యూ ట్యాలెంట్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. వీళ్ళకి ఎలాంటి సినీ నేపథ్యం లేదు.

# ప్రపంచవ్యాప్తంగా L2 ఎంపురాన్



కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'L2 ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మోహన్ లాల్ ఖురేషి-అబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా తెరపైకి రాబోతోన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమా రన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. అక్టోబర్ 5, 2023న ఫరీదాబాద్‌లో ఈ మూవీ షూటింగ్ గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్‌లో ఈ చిత్రాన్ని రూపొందిం చారు. సినిమాటో గ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్‌దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 9న సినిమాలోని పాత్రను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది.


# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'



30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో వస్తున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్ట ర్‌లో ప్రదీప్, దీపిక పిల్లిని ఒక రౌడీ గ్యాంగ్ వెంబడిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్.

# మార్చి 21న "రాజుగారి దొంగలు"

లోహిత్ కల్యాణ్, రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాజు దొంగలు. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్ పై నడిమింటి బంగారునాయుడు నిర్మిస్తున్నారు. దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో రూపొందిస్తున్నారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మార్చి 21న ప్రపంచం వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో మాట్లాడుతూ మంచి వైవిధ్యమైన కథతో సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుం దని, ఈ నెల 21న మీ ముందుకు తీసుకొస్తున్నామని తెలుగు ప్రేక్షకులందరు ఆదరించాలని అన్నారు.



# ప్రేమ ఎప్పుడూ వ్యాపారం కాదు?

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటోంది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు చేస్తున్న సినిమాల సంఖ్య చాలా తక్కువ అయింది. మెయిన్ హీరోయిన్‌గా ఆఫర్లు రాకపోవడంతో ప్రత్యేక పాటలు చేయడంతో పాటు మ్యూజిక్ వీడియోల్లోనూ నటిస్తుంది. మరో వైపు ఈమె వెబ్ సిరీస్‌ల వైపు అడుగులు వేసింది. ఒక వైపు కెరీర్ గందరగోళంలో ఉంటే మరో వైపు ఈ అమ్మడు వ్యక్తిగత జీవితంలోనూ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత కొన్నాళ్లుగా ప్రేమలో ఈ అమ్మడు కొన్ని కారణాల వల్ల బ్రేకప్ అయి ప్రియుడితో విడి పోయిందనే వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు బ్రేకప్ వార్తలు నిజమేనా అనే అనుమానం కలిగిస్తుంది. నటుడు విజయ్ వర్మతో తమన్నా చాలా కాలంగా ప్రేమాయణం సాగిస్తుంది. ఇద్దరు పలు కార్యక్రమాల్లో కనిపించడంతో పాటు, ఒక వెబ్ సిరీస్‌లోనూ కలిసి నటించారు. విజయ్ వర్మ బాలీవుడ్‌లో బిజీ స్టార్‌గా వరుస సినిమాలు చేస్తూ, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఆకట్టుకుంటున్నాడు. నటుడిగా బిజీగా ఉన్న ఈ సమయంలో విజయ్ వర్మ పెళ్లిపై ఆసక్తి చూపడం లేదని, కానీ తమన్నా మాత్రం వెంటనే పెళ్లి చేసుకుని సెటిల్ కావాలని భావించిందట. పెళ్లి విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు రావడంతో బ్రేకప్ అయ్యారని తెలుస్తోంది. పెళ్లికి మరో మూడు నాలుగు ఏళ్లు సమయం కోరడంతో తమన్నా అతడికి దూరం కావాలని నిర్ణయించుకుంది అనేది బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న పుకారు. తాజాగా మిల్కీ బ్యూటీ సోషల్ మీడియాలో... ప్రేమలో ఎమోషన్స్ ఉంటాయి. ఇద్దరి మధ్య ఎమోషన్స్ ఉండాలే కానీ ఎదుటి వ్యక్తి నా కోసం అది చేయాలి, ఇలా చేయాలని అంచనాలు ఉండకూడదు. అలా ఉన్నప్పుడు అది ప్రేమ కాకుండా వ్యాపారం అవుతుంది. ప్రేమ ఎప్పుడు అయితే వ్యాపారంలా మారుతుందో అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం ఉత్తమం అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేసింది. ఎదుటి వారికి స్వేచ్ఛ ఇచ్చే విధంగా ప్రేమ ఉండాలి. అంతే తప్ప ఒకరిని ఒకరు కట్టడి చేసుకునే విధంగా ప్రేమ ఉండకూడదు అంటూ తమన్నా చెప్పుకొచ్చింది. రిలేషన్‌లో ఉన్నప్పుడు అభిప్రాయాలకు విలువ ఉండకుంటే ఆ రిలేషన్‌కి అర్థం లేదని చెప్పుకొచ్చింది. రిలేషన్‌లో ఉన్నప్పటి కంటే ఆ రిలేషన్ షిప్ నుంచి బయటకు వచ్చిన తర్వాతే ఎక్కువ సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది. ప్రేమించే సమయంలో సంతోషం ఉంటుంది, కానీ కొన్నాళ్ల తర్వాత అది వ్యాపారంలా మారాడం, ఒకరి పై ఒకరు అజమాయిషీ పెరగడం వల్ల ఇబ్బందులు మొదలు అవుతాయి..



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044